17వ వసంతంలోకి
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం | 27 జనవరి 2024 | పేజీలు 16

### జగన్‌కి ఓటమి కళ్ల ముందే

# కనిపిస్తోంది

రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసి.. ఇప్పుడు తప్పుకుంటా అంటున్నారు



- అందుకే తప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నానంటున్నారు
- నిన్నటి వరకు విర్రవీగిన జగన్ వాస్తవంలోకి వచ్చినట్టున్నారు

- సీఎం జగన్ పై ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం

ధర్మవరం మేజర్ న్యూస్. నిన్నటి వరకు ప్రతిపక్షాలను నోటికి ఎంత వస్తే అంత మాట్లాడి.. నన్ను ఎవరూ ఏం చేయలేరు.. వెంట్రుక కూడా పీకలేరన్న జగన్ రెడ్డికి ఓటమి భయం మొదలైందని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ డబ్బుతో ఒక ఛానల్ ఇంట ర్వ్యూ చేయించు కున్న సీఎం జగన్ తన మనసులో ఉన్న అసలు వాస్తవాల్ని భయటపెట్టారన్నారు. ఆ సభలో విద్యా వ్యవస్థ గురించి మాట్లాడడం

మిగతా 04 ▸▸

అనంతలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



## జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ యం. గౌతమి

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు.

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :

అనంతరం పెరేడ్ వీక్షణ చేసి, సాయుధ దళాల నుంచి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. ఇందులో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, అనంత పురం ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ లు కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్ అహ్మద్, ఆర్టీసీ జోనల్ ఛైర్ పర్సన్ మంజుల, ఎడిసిసి బ్యాంక్ ఛైర్ పర్సన్ లిఖిత, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్ పర్సన్ ఉమాదేవి, డిఎఫ్ఓ వినీత్ కుమార్, ఏఎస్పీలు విజయభాస్కర్ రెడ్డి, హనుమంతు, డిఆర్ఓ గాయత్రీ దేవి, ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణిసుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్దఎత్తున ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవ సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 75వ భారత గణతంత్ర

మిగతా 3లో



### పుట్టపర్తిలో ఘనంగా

## 75వ గణతంత్ర వేడుకలు..

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

పుట్టపర్తి. మేజర్ న్యూస్:

శుక్రవారం ఉదయం 9:30 గంటలకు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టర్ అరుణ్ బాబు ఎస్పీ మాధవరెడ్డి తో కలిసి పోలీసుల గౌరవవందనం స్వీకరించి పరేడ్ గ్రౌండ్ చుట్టూ తిరిగారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ శ్రీసత్యసాయిజిల్లాలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోఅనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఎనలేని సంక్షేమపథకాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు లబ్ధి చేకూరుస్తుందన్నారు. వైఎస్ఆర్ రైతుభరోసా, పిఎంకిసాన్, రైతుభరోసా కేంద్రాలు మొదలుకొని వైఎస్సార్ సున్నావడ్డీ, జగనన్నచేదోడు, జలజీవన మిషన్, జగనన్నసురక్ష, తదితర పథకాలతో అనేకమంది లబ్ధి పొందడం ద్వారా రాష్ట్రం అన్నిరంగాలలో అగ్రభాగాన నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమంలో ఎంతోమంది ప్రజల సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు స్పందనలో 33,199 మంది తమ సమస్యలు అర్జీల రూపంలో ఇవ్వగా అందులో 32,654 మంది సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధికి కృషిచేసిన ఎంపీ,ఎమ్మెల్యేలతో పాటు ప్రజాప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలియ జేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు ప్రతి ఒక్క అధికారి సహకరించాలని, జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు మనమందరం కృషి చేయాలన్నారు.

మిగతా 4లో

### యానిమేటర్లా..

# మజాకా

డ్వాక్రా సంఘాలకు లోన్లు వచ్చాయంటే పండగే

- లోన్ వచ్చినప్పుడల్లా ప్రతి గ్రూపు నుంచి రూ.5వేలు వసూల్
- అందులో నుంచి వెలుగు సీసీలకు కూడా కమీషన్ వస్తున్నట్లు దండిగా ఆరోపణలు
- లోన్లు కూడా తీసుకుంటూ కట్టకుండా వేధిస్తున్న కొందరు యానిమేటర్లు
- ఫిర్యాదులు చేస్తే తప్ప చర్యలు తీసుకోను అంటూ కార్యాలయానికి పరిమితమైన వెలుగు ఏపిఎం
- గతంలో డ్వాక్రా సంఘాల నుంచి డబ్బులు కాజేసి ఒక అధికారి సస్పెండ్ అయినా కూడా మారని తంతు



గుంతకల్లులోనే వెలుగు కార్యాలయం



ఎంతోమంది మహిళలకు ఆడపడుచులకు అండగా నిలవాలని తక్కువ వడ్డీతో నగదును అందజేసి వారి జీవనానికి ఆధారం కావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా సంఘంలోని ఒక్కో గ్రూపునకు కొన్ని లక్షల్లో నగదును అందజేయాలని ఈ పథకానికి శ్రీకారం చుట్టాడు. ఈ పథకాన్ని మహిళలకు సక్రమంగా అందజేసి ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు తీసుకురావాల్సిన అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటూ కాసులకు కక్కుర్తి పడడంతో ఈ పథకం కాస్త దారి తప్పుతోందని చెప్పవచ్చు. ఏ పని చేయాలన్నా చెయ్యి తడపనిదే అధికారులు సిబ్బంది పనిచేయకపోవడంతో ఎంతో మంది మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :

రూ.5వేలు కొట్టు.. లోను పట్టు : గుంతకల్లు మండలంలోని ఒక ఏపిఎం, నలుగురు సీసీలు, 44 మంది యానిమే టర్సు ఉన్నారు. దాంతో పాటుగా మండలంలో 1170 డ్వాక్రా గ్రూపులు ప్రస్తుతం ఉన్నాయి. యానిమేటర్స్ కు ప్రతినెల రూ.8వేలు మరియు సీసీలకు రూ.25 నుంచి రూ.35వేల వరకు జీతాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. అయితే యానిమేటర్స్ ప్రతినెల డ్వాక్రా సంఘాల మహిళల వద్దకు వెళ్లి వారికి బ్యాంకుల్లో అప్పు ఇంత ఉంది ఇంత లోన్ తీసుకున్నారు అని పూర్తి వివరాలను ప్రతి నెల రికార్డుల్లో కచ్చితంగా రాయాల్సి ఉంటుంది. అందుకోసం మరియు ప్రభుత్వం నుండి ఏదైనా లోను వచ్చినప్పుడు వాటిని సక్రమంగా అందజేయాలని ప్రభుత్వం యానిమేటర్స్ ను నియమించింది.

మిగతా 02 ▸▸

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న వ్యవసాయాధికారి సోమశేఖర్



**గార్లదిన్నె , మేజర్ న్యూస్:** 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గార్లదిన్నె మండలం వ్యవసాయ అధికారి సోమశేఖర్ కలెక్టర్ గౌతమి చేతుల మీదగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. వ్యవసాయ శాఖలో రైతులకు పంట సాగులో మెలకువలు, కల్పించడంలో, సంక్షేమ పథకాలు అందించడంలో ఆయనకి అవార్డు లభించిందని తెలిపారు.

## కలెక్టర్ గౌతమి నుంచి ఉత్తమ అవార్డు అందుకున్న తహసిల్దార్ ఉషారాణి



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ గౌతమి చేతులు మీదగా తాసిల్దార్ తహశీల్దార్ ఉషారాణి ఉత్తమసేవా ప్రశంసా పత్రం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న తహసీల్దార్ ఉషారాణికి పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు సిబ్బంది అభినందించారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని మూడవ రోడ్ లో ఉన్న సాయి విజ్ఞాన పాఠశాలలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల డైరెక్టర్లు సీ.కరుణాకర్ బాబు, ఎంపీ శ్రీనివాస్‌లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి లావణ్య రామ్ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల చరిత్ర, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రై కలర్ ఫుడ్ , వ్యాసరచన పోటీలు, వకృతపు పోటీలు, డ్రాయింగ్, పద్యాలు, నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ బహుమతులను డైరెక్టర్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## సరస్వతి విద్యా మందిరంలో గణతంత్ర దినోత్సవం



**రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల అధ్యక్షుడు పోరాళ్ళ ధనార్ధన ఆధ్వర్యం లో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులకు వివిధ వేషా దారుణాలు వేయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అయినది. గణతంత్ర దినోత్సవ వేడుకలను గురించి అధ్యక్షులు పూర్తిగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి తుకారం రాకేష్ ,ప్రధానోపాధ్యాయురాలిని రాజేశ్వరి, ఆచార్య చంద్రకళ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సంజీవరాయ విద్యానికేతన్ స్కూల్ లో గణతంత్ర వేడుకలు



**శింగనమల మేజర్ న్యూస్ :**శింగనమల మండలం చిన్న మట్ల గొంది గ్రామం లో సంజీవరాయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం 75వ వేడుకలు చేసుకోవడం ఎంతో సంతోషకరమని తెలిపారు. అలాగే ఎందరో మహనీయుల త్యాగఫలమే ఈరోజు మనము జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవం అన్నారు భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, జానకి,ఊహ,వందన, కల్పన,చరిత,హరిత రిప్కా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయంలో గణతంత్ర దినోత్సవం



**శింగనమల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సింగనమల ఎంపీడీవో నిర్మల కుమారి నూతన సి ఐ శ్రీధర్ ,సింగనమల సర్పంచ్ నాగమునెమ్మ హాజరయ్యారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు జండా ఆవిష్కరించి జాతీయ గీతం పాడారు. సింగనమల సి ఐ శ్రీధర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం 75వ వేడుకలు చేసుకోవడం ఎంతో సంతోషకరమని తెలిపారు.

# యానిమేటర్సా... మజాకా

మొదటి పేజీ తరువాయి

అయితే వీరు విధులు సక్రమంగా నిర్వర్తించకుండా కాసులకు కక్కుర్తి పడుతూ అవినీతికి తెర లేపుతున్నారు. ప్రతి డ్వాక్రా గ్రూపులో 10 నుంచి 11 మంది సభ్యులు ఉంటారు. అయితే ప్రతి గ్రూపుకు ప్రభుత్వం నుంచి కొన్ని లక్షల్లో లోన్లు వస్తాయి వాటిని సభ్యులందరూ సమానంగా పంచుకుంటారు అయితే ప్రభుత్వం నుంచి లోను వచ్చినప్పుడు మహిళలను బ్యాంకు వద్దకు పిలుచుకొని పోయి వారికి నగదును ఇప్పించడం లాంటివి చేసినందుకు గాను ప్రతి ఒక్క సభ్యురాలు నుంచి రూ.500లు యానిమేటర్లు వసూలు చేస్తున్నారు. ఆ విధంగా ప్రతి గ్రూపుకు రూ.5వేలు ప్రకారం వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. అంతే కాకుండా గ్రూపులోనే ఎవరైనా సభ్యురాలు లోను తీసుకోకుంటే వారి పేరు మీద యానిమేటర్స్ తీసుకుంటూ వాటిని సక్రమంగా కట్టకుండా ఇతర సభ్యులను వేధిస్తున్నట్లు ఆరోపణలు దండిగా వినిపిస్తున్నాయి. ఈ విధంగా మండలంలోని కసాపురం, తిమ్మాపురం, పాత కొత్తచెరువు, నాగసముద్రం, వైటి చెరువు, ఓబులాపురం వివిధ గ్రామాల్లో ఎక్కువగా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఒక అధికారి సస్పెండ్ అయిన కూడా మారని తంతు : మండలంలో యానిమేటర్లు మరియు సీసీలు విధులు ఎలా నిర్వహిస్తున్నారు .ఎంతమంది మహిళలకు లోన్లు ఇచ్చారు వాటిని సక్రమంగా ఇచ్చారా లేదా అని చూడాల్సిన ఏపిఎం వీరస్వామి కార్యాలయానికి పరిమితమయ్యారు. కేవలం రెండు మూడు నెలలకు మాత్రమే కార్యాలయంలో తూతు మంత్రంగా సమావేశాలు ఏర్పాటు చేయడం తప్ప నేరుగా గ్రామాలకు వెళ్లి మహిళల సమస్యలను తెలుసుకోవడం ఏనాడు చేయలేదు. దాంతో యానిమేటర్స్ సీసీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గతంలో తిమ్మాపురం పాతకొత్తచెరువు గ్రామాలకు ఉండేటువంటి సిసి సిద్దు అనే అధికారి డ్వాక్రా సంఘాల నుంచి కొన్ని లక్షల్లో డబ్బులు కాజేయడంతో అతనిపై జిల్లా అధికారుల విచారణలు చేసి అతన్ని సస్పెండ్ కూడా చేశారు. అయినా కూడా ప్రస్తుతం ఉన్న సీసీలు యానిమేటర్స్ లలో మార్పు రావడం లేదు.

### ఎవరైనా ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటాం - వెలుగు ఏపీఎం వీరాస్వామి :

గ్రామంలోనే యానిమేటర్లు ఎక్కువగా డబ్బులు అడుగుతున్నారని ఎవరైనా డ్వాక్రా సంఘాల మహిళలు వచ్చి మాకు ఫిర్యాదులు చేస్తే సంబంధిత యానిమేటర్ల పై మేము చర్యలు తీసుకుంటాం. ఇంతవరకు వచ్చి ఎవరూ మాకు ఫిర్యాదులు చేయలేదు.

## మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించి ప్రభుత్వ అధికారులు, ప్రజలు సంబరాలు చేసుకున్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, దేశభక్తి గీతాలు ఆలపించారు. ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి దేశ ప్రతిష్టను పెంచాలని తెలిపారు. మండల పరిధిలోని ఆమిద్యాల సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా జాతీయ పతాకాన్ని ఎగరవేయగా సర్పంచు శ్రీరాములు, సచివాలయ సిబ్బంది పద్మావతి, లక్ష్మి, జనార్ధన్, నూర్, హరికృష్ణ, గ్రామ వాలంటీర్లు జాతీయ పతాకానికి వందన సమర్పణ చేశారు. రాకెట్ల సచివాలయంలో సర్పంచ్ శివమ్మ తో కలిసి పంచాయతీ కార్యదర్శి నాగభూషణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్న ముష్టూర్ గ్రామ సచివాలయంలో కార్యదర్శి రమణ కుమార్, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రాయంపల్లి సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వసికేరి మహేష్ జాతీయ జెండా ఆవిష్కరించగా గ్రామ సర్పంచ్ సుజాత పాల్గొన్నారు. లత్తవరం, షేక్షానిపల్లి సచివాలయాల్లో కార్యదర్శి రాఘవేంద్ర జాతీయ జెండా ఎగురవేయగా సర్పంచ్ పాలడుగు వంశీకృష్ణ, పల్లి లింగన్న హాజరయ్యారు. రాకెట్ల ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేదికగా డాక్టర్ వెంకటేష్ నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎం డి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పలు కార్యాలయాల్లో జెండా వందనం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి విద్యుత్ కార్యాలయము తహశీల్దార్ కార్యాలయము పోలీస్ స్టేషన్ నందు జండా ఎగరవేసి జెండా వందనం చేశారు. అనంతరం పల అధికారులు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలర్పించి స్వతంత్రం వచ్చిన తర్వాత కొన్ని నెలల తర్వాత గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. ఎందుకంటే ఈరోజు మనమందరం స్వతంత్రంగా తనకాలపై తను పనిచేసుకుంటున్నామంటే ఎంతో మంది మహనీయుల పుణ్యమే ఈ గణతంత్ర వేడుకలు జరుపుకోవాలన్నదే ముఖ్య కారణమన్నారు. కానీ కొంతమంది ఉద్యోగస్తులు గణతంత్ర వేడుకలకు దూరంగా ఉంటూ ఇష్టానుసారంగా వ్యవహరించడం వారికే మంచిది కాదన్నారు. ఏది ఏమైనా ఘనంగా పామిడి పట్టణంలో గణతంత్ర వేడుకల జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు అధికారులు, నాయకులు నిర్వహించారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద విజయం స్కూల్ విద్యా సంస్థలవారు జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా సిఐ నాగార్జున రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించి అనంతరం సీఐ తో పాటు విద్యార్థులు విద్యాసంస్థలు సెల్యూట్ కొట్టారు జాతీయ వందనం నిర్వహించి సుమారుగా 50 అడుగుల అడుగుల జాతీయ పతాకాన్ని పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ ఉమాదేవి, పంచాయతీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, వివిధ ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ద్వారా కందుల కొనుగోలు రైతులు సద్వినియోగం చేసుకోండి

### - సహకార సంఘం అధ్యక్షుడు బి శివలింగప్ప



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సహకార సంఘం ద్వారా ఎన్ ఏ ఎఫ్ ఈ డి సంస్థ ఆధ్వర్యంలో కందులు కొనుగోలు చేస్తామని ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం అధ్యక్షుడు బి శివలింగప్ప కోరారు. మండల కేంద్రంలోని గత రెండు రోజులు నుండి సాగుచేసిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేసి రిజిస్టర్ చేయించుకున్న రైతుల నుండి కందులు ఒక క్వింటాల్ ధర 9,370.35 పైసలు రైతుల నుండి కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన కందులకు వారం రోజులు లోపు రైతుల బ్యాంక్ ఖాతాలోకి జమయితావని తెలిపారు. అలాగే ఆన్లైన్లో ఏ రేటు ఉంటే అదే రేటుతో కందులను కొనుగోలు చేస్తామని తెలిపారు. కందులను రైతుల ఇంటి వద్దనే కొనుగోలు చేసి అక్కడే తూకాలు వేసుకొని సహకార బ్యాంక్ సిబ్బందిచే వాటిని తరలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ పాండు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన మాజీ మంత్రి కాలవ శ్రీనివాస్



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు త్రివర్ణ పథకాన్ని శుక్రవారం ఎగరవేశారు. అనంతరం మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు ప్రసంగిస్తూ స్వాతంత్ర సమరయోధులు శ్రమించి బ్రిటిష్ వారితో పోరాడి మానవ హక్కులను అందించిన సమరయోధులకు కృషియే 75వ గణతంత్ర దినోత్సవం మనము జరుపుకుంటున్నామ న్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి జెండా ను ఎగరవేశారు. అనంతరం మహాత్మా గాంధీ, నెహ్రూ తదితర సమరయోగుల చిత్రపటాలకు పూలాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం అందుకున్న కళ్యాణదుర్గం ఎన్నికల డిప్యూటీ తహాశీల్దారు ఇ.వెంకటేశులు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం తహాశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ ఈ వెంకటేశులు 75వ గణతంత్ర దినోత్సవంలో సందర్భంగా శుక్రవారం అనంతపురంలో జిల్లా కలెక్టర్ గౌతమి చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం అవార్డు అందుకున్నారు. ఎన్నికల విధులలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నందుకు ఉత్తమ సేవ పథకం అవార్డును అందించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందని మరింత బాధ్యతగా ఉత్తమమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ ఈ వెంకటేశులు పేర్కొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం

### ఆకట్టుకున్న రాధాస్వామి స్కూల్ పిల్లల సంస్కృతి కార్యక్రమాలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్ తిప్పేస్వామి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీనరసింహ, పోలీస్స్టేషన్లో ఎస్ఐ వెంకటస్వామి, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ తిప్పేస్వామి,రాధాస్వామి స్కూల్లో కరస్పాండెంట్ టి.రాజు, హైస్కూలో జడ్పీటీసీ రాధాస్వామి, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని విలువల బడుల్లో కోఆర్డినేటర్లు శ్రీకాంత్, రఘువీర, లక్ష్మణ్ మూర్తి, ధీలిప్, లు జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ జరుపుకున్నారు. మండల కేంద్రంలోని రాధాస్వామి పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల దేశాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం బ్యాంక్ సర్కిల్ వద్ద నిర్వహించిన జాతీయగేయాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల నాగరాజు, వైస్ ఎంపీపీ భీంరెడ్డి, సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, ఎంపీటీసీ గంగమ్మ హనుమంతరాయుడు అన్ని గ్రామాలలో ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, స్కూల్ కమిటీ చైర్మన్లు, గ్రామ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప ఉన్నత పాఠశాలలో తాగునీటి సౌకర్యం కల్పించిన పూర్వ విద్యార్థి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప పాఠశాల పూర్వ విద్యార్థి జి శంకర్ రెడ్డి ఇప్పుడు ప్రస్తుతం బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తూ తను చదువుకున్న స్కూల్ కి ఎంతోకొంత రుణం తీర్చుకోవాలని మంచి మనసుతో పాఠశాల క్రీడా ప్రాంగణమునందు క్రీడాకారుల సౌకర్యం కొరకు 8వేల రూపాయలతో మంచినీటి కొళాయి వేయించడం జరిగినది. గ్రౌండ్ నందు ఆడుకునేటప్పుడు ఏదైనా టోర్నమెంట్లు జరిగేటప్పుడు క్రీడాకారులకు త్రాగడానికి మంచి నీటిని ఉపయోగించుకోవడం కోసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని భావించి తన మంచి మనసుతో చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవడం జరిగినది. జనవరి 26 గణతంత్ర వచ్చిన రోజు కావడంతో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంతి ఉపాధ్యాయుడు వెంకటేశులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటప్రసాద్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో కొళాయిలను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిడి రాజశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జనసేన యువ నాయకులు



వాల్మీకి బిఆర్ నాయుడు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. శుక్రవారం పట్టణంలోని జనసేన యువ నాయకులు వాల్మీకి బిఆర్ నాయుడు ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంంకల్ నియోజకవర్గ జనసేన యువ నాయకులు వాల్మీకి బిఆర్ నాయుడు మాట్లాడుతూ భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగేందుకు భారత రాజ్యాంగం రచించడం జరిగిందని, ఇందుకుగాను ప్రతి యేట జనవరి 26న భారతదేశ మంతట మూడు రంగుల జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలోని జనసేన యువ నాయకులు వాల్మీకి బి ఆర్ నాయుడు స్వగృహం నందు మూడు రంగుల జెండా ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. అనంతరం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు అనప బాలాజీ, ఇమ్రాన్, ఇస్మాయిల్, రవి, నాగరాజు, శివ, వంశి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్త్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

### పాఠశాలకు మైక్ సెట్ వితరణ.... దాత ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిఎన్ మూర్తి



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం భారత పౌరుడిగా మన బాధ్యత అని ఫరదపీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిఎన్ మూర్తి పేర్కొన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ భాగంగా శుక్రవారం పట్టణంలోని నార్త్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రి భాయి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలకు అవసరమైన 20వేలు విలువగల మైక్ సెట్ ను ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిఎన్ మూర్తి పాఠశాలకు వితరణ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిఎన్ మూర్తి మాట్లాడుతూ భారత పౌరుడిగా బాధ్యతలను దేశ ఔన్నత్యాన్ని మన హక్కుగా భావించాలని ఎందరో ప్రాణ త్యాగానికి చేసి స్వాతంత్రం సంపాదించి రాజ్యాంగాన్ని సంపాదించుకోవడం ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమేనని రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం జనవరి 26వ తేదీ అమలులోకి వచ్చిందని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఆ మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రి భాయి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, ఉపాధ్యాయులు ప్రవీణ్ రాజేశ్వరి, సున్నా వెంకటేశులు, పద్మావతి షకీలా, శివన్న, రాఘవేంద్ర, శివన్న, లావణ్య, హేమలత, కిష్టప్ప, కృష్ణారెడ్డి, చౌడప్ప, ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి పాఠశాలకు మైక్ సెట్ వితరణ చేసిన డిఎన్ మూర్తిని దుశాలువతో సత్కరించి అభినందించారు. ఉపాధ్యాయ బృందం పాఠశాలకు అవసరం మైక్ సెట్ ఎంతో అవసరం ఉండేదని పాఠశాల సమావేశాలకు ప్రార్థనలో చాలా ఉపయోగంగా ఉంటుందని ఉపాధ్యాయ బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



దినోత్సవ శుభ సందర్భంగా ఈ వేడుకలలో పాల్గొనడానికి విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, పురప్రముఖులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, పాత్రికేయులకు, జిల్లా ప్రజలందరికీ హృదయ పూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. దేశ స్వాతంత్ర్యం, భారత రాజ్యాంగం కోసం కృషి చేసిన ఎందరో త్యాగధనులు, మహనీయులందరికీ వినమ్ర శ్రద్ధాంజలి. అనంతపురము జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచేందుకు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి సారధ్యంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నవరత్నాల్లో భాగంగా, సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలన్న భావనతో ప్రతినెలా 14 రకాల పింఛన్లను అందిస్తున్నాం. ఇప్పటివరకు రూ. 2,750/- పింఛన్ గా తీసుకుంటున్న ఏడు రకాల పింఛన్ దారులకు ప్రభుత్వం ఈ నెల నుంచి రూ. 3,000/- లకు పెంచి అందిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 94 వేల 232 మంది పింఛన్ లబ్ధిదారులకు 712 కోట్ల 32 లక్షల రూపాయలను అందించాం. వై.ఎస్.ఆర్. ఆసరా కార్యక్రమం కింద తాజాగా ఈ నెల 23వ తేదీన జిల్లాలో 31 వేల 306 స్వయం సహాయక సంఘాలలోని 3 లక్షల 8 వేల 160 మంది సభ్యులకు నాలుగు విడతలలో 948 కోట్ల 37 లక్షల రూపాయలను జమ చేసి రుణవిముక్తులను చేశాం. వై.ఎస్.ఆర్. కల్యాణమస్తు మరియు వై.ఎస్.ఆర్. షాదీ తోఫా పథకం కింద 2023-24 సంవత్సరంలో మూడు దశలలో 1,913 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 73 లక్షల రూపాయలను అందించాం. వై.ఎస్.ఆర్. చేయూత కార్యక్రమం ద్వారా మూడు విడతలలో ఒక లక్షా 48 వేల 163 మందికి 789 కోట్ల రూపాయలను అందించాం. వచ్చే ఫిబ్రవరి 5వ తేదీన 4వ విడత నిధులను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారు. స్వయం సహాయక సంఘాలకు 2023 డిసెంబర్ నాటికి గ్రామీణ ప్రాంతాల్లోని 19 వేల 40 సంఘాలకు ఒక వెయ్యి 197 కోట్ల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లోని 4 వేల 130 సంఘాలకు 487 కోట్ల 16 లక్షల రూపాయలను మంజూరు చేశాం. వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ కింద ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లోని 31 వేల 868 సంఘాలకు 42 కోట్ల 95 లక్షల రూపాయలు మరియు పట్టణ ప్రాంతాల్లోని 10 వేల 318 సంఘాలకు 18 కోట్ల 64 లక్షల రూపాయలను సంఘాల ఖాతాలలో జమ చేశాం.

జగనన్న తోడు కింద తోపుడు బళ్ళు, రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులకు ప్రోత్సాహం అందించేందుకు ఈ ఏడాది ఇప్పటివరకు 30 వేల 314 మంది వ్యాపారులకు 37 కోట్ల 24 లక్షల రూపాయలను "సున్నా వడ్డీ" కే రుణాలుగా అందించాం. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా వసతి దీవెన, విద్యా దీవెన కింద 42 వేల 234 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఈబిసి విద్యార్థులకు ఈ ఏడాది 124 కోట్ల 60 లక్షల రూపాయలను ఖర్చు చేశాం.

200 యూనిట్లలోపు గృహ విద్యుత్తును వినియోగించే 66 వేల 268 ఎస్సీ కుటుంబాలకు ఈ ఏడాది ఇప్పటివరకు 7 కోట్ల 17 లక్షల రూపాయలు మరియు 31 వేల 285 ఎస్టీ కుటుంబాలకు 2 కోట్ల 36 లక్షల రూపాయల వ్యయంతో ఉచిత విద్యుత్ ను సరఫరా చేశాం. వై.ఎస్.ఆర్. కాపునేస్తం, ఈబిసి నేస్తం పథకాల కింద 2019 నుంచి నాలుగు విడతల్లో 57 వేల 901 మందికి 86 కోట్ల 85 లక్షల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేశాం. వై.ఎస్.ఆర్. వాహన మిత్ర కింద ఈ ఏడాది 8 వేల 806 మందికి 8 కోట్ల 80 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. జగనన్న చేదోడు పథకం కింద నాలుగు విడతలలో 54 వేల 961 మంది లబ్ధిదారులకు 54 కోట్ల 96 లక్షల రూపాయలు అందించాం. వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం కింద ఈ ఏడాది 9 వేల 150 మంది చేనేత కుటుంబాలకు 21 కోట్ల 96 లక్షల రూపాయలు వారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేశాం. చేనేత ముద్రా పథకం కింద 504 మందికి 5 కోట్ల 43 లక్షల రూపాయలు బ్యాంకుల ద్వారా ఋణాలను మంజూరు చేశాం. మహిళా శిశు సంక్షేమంలో భాగంగా 2,302 అంగన్వాడీ కేంద్రాల్లో గత ఏడాది డిసెంబర్ నాటికి 41 కోట్ల 43 లక్షల రూపాయలతో ఒక లక్ష 67 వేల 467 మందికి పౌష్టికాహారాన్ని అందించడం జరిగింది. శిశు మరణాల నివారణ, పోషకాహార లోపం కలగకుండా పిల్లలకు ప్రత్యేక పోషణ, హైరిస్క్ గర్భవతులు, బాలింతల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ, వైద్యసేవలు అందేలా, బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. గణతంత్ర దినోత్సవ శుభ దినాన జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్న గౌరవ జిల్లా ఇన్ చార్జ్ మంత్రివర్యులకు, జిల్లాకు చెందిన గౌరవ మంత్రివర్యులకు, గౌరవ పార్లమెంటు సభ్యులకు, గౌరవ శాసనమండలి సభ్యులకు, గౌరవ శాసన సభ్యులకు, ఇతర ప్రజాప్రతినిధులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. జిల్లా అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ ప్రజలకు న్యాయ సేవలు అందిస్తున్న గౌరవ జిల్లా జడ్జి గారికి, శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా యస్.పి.కి, వారి సిబ్బందికి, ప్రభుత్వ అధికారులు, వారి సిబ్బందికి, రాజకీయ పక్షాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకర్లు, మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ నా అభినందనలు. ప్రభుత్వ ఆశయం మేరకు, ప్రభుత్వం ఇస్తున్న ప్రతి పైసాను పారదర్శకంగా అట్టడుగున వున్న నిరుపేదల చెంతకు నేరుగా అందించడానికి, ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలను పేదల దరిచేర్చడానికి జిల్లాలో వున్న ప్రతిఒక్కరూ జిల్లా యంత్రాంగానికి సహకరించి, అభివృద్ధి పథంలో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడానికి త్రికరణ శుద్ధిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పెరేడ్ వీక్షణ చేసి, సాయుధ దళాల నుంచి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. ఇందులో భాగంగా జాతీయత ఉట్టిపడేలా నిర్వహించిన శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. శకటాలు సంబంధించి వ్యవసాయ, ఉద్యాన, ఏపీఎంఐపీ, సిరికల్చర్, పశుసంవర్ధక, హౌసింగ్, సచివాలయం, స్వచ్ఛ సంకల్పం, డ్వామా, అహుడా, డిఎంహెచ్వో, డిఆర్డిఏ, డిఈఓ, సమగ్ర శిక్ష, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.



## అర్బన్ బ్యాంకులో గణతంత్ర వేడుకలు

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ బ్యాంకులో గణతంత్ర దినొత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథి గా చైర్మన్ జేఎల్. మురళీధర్ హాజరయ్యారు.బ్యాంకు సిఈఓ విజయ భాస్కర్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ రమణయ్యతో పాటు బ్యాంకు డైరెక్టర్లు వెంకటాద్రి , బంగారు భాషా , రామాంజనేయులు, చంద్ర శేఖర్ ,రొల్లా బాస్కర్, సుబ్రమణ్యం, రమేష్ తదితరులతో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్‌కు ఓటమి కళ్ల ముందే కనిపిస్తోంది

మొదటి పేజీ తరువాయి

మానేసి.. రాజకీయ ప్రసంగాలిచ్చారన్నారు. నాణ్యమైన విద్యలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2018 నాటికి 3వ స్థానంలో ఉంటే ఇప్పుడు 19వ స్థానానికి పడిపోయిందన్నారు. విద్యావ్యవస్థ ఈ ముఖ్యమంత్రి హయాంలో నాశనం అయినంతగా గతంలో ఎప్పుడూ లేదన్నారు.



పైకి మాత్రం నాడు నేడు అంటూ రంగుల ప్రపంచం చూపిస్తున్నారని విమర్శించారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తి ఆగ్రహావేశాలు గుర్తించి.. నేను తప్పుకోమంటే సంతోషంగా దిగిపోతానంటూ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఐదేళ్లుగా.. ప్రజల్ని, ప్రజా వనరుల్ని దోచుకున్నావని.. నీ దోపిడీ విలువ 4లక్షల కోట్లు ఉంటుందనే ప్రచారాన్ని ప్రస్తావించారు. ఇప్పటికే దాదాపు రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్రాన్నే కాకుండా ప్రజల్ని అప్పుల పాలు చేశావన్నారు. కనీసం ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా చేసి.. అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడుల్ని రాష్ట్రం నుండి తరిమేశారన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రాష్ట్రాన్ని నడపటం సాధ్యం కాదని భావించి.. ఇలాంటి మాటలు అంటున్నారని విమర్శించారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి అధికారం ఇచ్చినందుకు నష్టపోయింది చాలని ప్రజలే స్వయంగా చెబుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని ఒక్క చంద్రబాబు మాత్రమే కాపాడగలరని.. అది ప్రజలు కూడా నమ్ముతున్నారన్నారు.



## పుట్టపర్తిలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

మొదటి పేజీ తరువాయి

అనంతరం బుక్కపట్నం డైట్ కళాశాల, కస్తూరిబా పాఠశాల తో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోలీస్ జాగిలాలు కలెక్టర్ అరుణ్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి గౌరవవందనం చేశాయి.ఈ సందర్భంగా పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ,ధర్మవరం ఆర్డీవో రమేష్ రెడ్డి,కదిరి ఆర్డిఓ వంశీకృష్ణ లతోపాటు 62 మంది జిల్లాస్థాయి అధికారులకు కలెక్టర్ ఉత్తమ ప్రశంస పత్రాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి

### అనంతపురం రేంజ్ కార్యాలయంలో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం రేంజ్ కార్యాలయంలో డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రేంజ్ పరిధిలోని ప్రజలకు, పోలీసులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం... 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని అనంతపురం రేంజ్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేసి ఆనందోత్సవాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా డి.ఐ.జి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. 1947 ఆగస్టు 15 న మన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ మన దేశానికి సొంత రాజ్యాంగం లేదన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం



పట్టిందన్నారు. అప్పుడు జనవరి 26, 1950 న భారత రాజ్యాంగం దేశం మొత్తం అమలులోకి వచ్చిందన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని, స్ఫూర్తిదాయకమన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంలు మన రాజ్యాంగ మూల స్థంబాలన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చాక ప్రజా పరిపాలన వ్యవస్థ కలిగిన గణతంత్ర దేశంగా విరాజిల్లుతోందన్నారు. భారత రాజ్యాంగం రూపకర్తలు, దేశం కోసం త్యాగాలు చేసిన జాతీయ నాయకుల సేవలను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా, డి.ఐ.జి కార్యాలయం మేనేజర్ మాధవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### జాతీయ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఎందరో మేధావులు, త్యాగధనుల కృషి ఫలితమే మనకు 1950 జనవరి 26 న అతి పెద్ద రాజ్యాంగం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచీ ప్రతీ ఏటా ఈరోజున మనం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో పోలీసు సిబ్బంది సమిష్టిగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని పిలుపునిచ్చారు.. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, సభ్యులు గాండ్ల హరినాథ్ , తేజ్ పాల్, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు



పాల్గొన్నారు.

### జిల్లా స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో...

జిల్లా స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ జాకీర్ హుస్సేన్, ఎస్సై వెంకటక్రిష్ణ, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్ , క్యాంపు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## త్యాగధనుల పోరాట ఫలితమే... స్వతంత్ర భారతావని సాకారం

### వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి ఎందరో స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్ర భారతావని సాధించి పెట్టారని, మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి ముందుకు సాగాలని ఉరవకొండ వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకురాలు పద్మజ అన్నారు. శుక్రవారం స్థానిక ఏడిఏ కార్యాలయం, రైతు భరోసా కేంద్రం వద్ద 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయం వద్ద ఏడిఏ పద్మజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ సిబ్బంది హేమ, పరిమళ, శ్రీ లీల, నీలిమ, గంగాధర్, భీమేష్, వన్నప్ప త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. మహనీయులు మహాత్మా గాంధీ, చాచా నెహ్రూ, అంబేద్కర్, భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలని, రాజ్యాంగ స్ఫూర్తికి, విలువలకు కట్టుబడి దేశ ప్రతిష్టను పెంచే బాధ్యత మనందరిపై ఉందని వారు తెలిపారు.



## భారత రాజ్యాంగ ఆశయ సాధనకు కట్టుబడి పనిచేద్దాం

### ఉరవకొండలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎందరో త్యాగదనుల ప్రాణ త్యాగంతో స్వాతంత్ర భారతావని సిద్ధించిందని, రాజ్యాంగ రచయితలు ప్రసాదించిన భారత రాజ్యాంగ ఆశయ సాధనకు, రాజ్యాంగ విలువలకు కట్టుబడి పౌర సమాజానికి సేవలందించాలని ఉరవకొండ తహశీల్దార్ శ్రీధర్ మూర్తి తెలిపారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తహశీల్దార్ శ్రీధర్ మూర్తి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యాలయ సిబ్బంది వందన సమర్పణ చేశారు. మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో అమృతరాజ్ జాతీయ జెండా ఎగురవేయగా ఎంపీపీ వెలిగొండ నరసింహులు, ఈ ఓ ఆర్ డి చంద్రమౌళి, పరిపాలన అధికారి జయరాములు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా సర్పంచు లలితమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, వార్డు సభ్యులు, సిబ్బంది త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, ట్రెజరీ , ఐసిడిఎస్, హౌసింగ్, రిజిస్టర్ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారత దేశ కీర్తి ప్రతిష్టలు పెంచే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మున్సిపల్ చైర్ పర్సన్



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ నజీమున్ని సా సాదిక్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. సందర్భంగా చైర్ పర్సన్ నజిము న్నిసా సాధిక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం 200 సంవత్స రాలు బ్రిటిష్ వారితో ఎందరో మహా నుభా వులు పోరాడి వారి ప్రాణా లను సైతం పణంగా పెట్టి దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టార న్నారు. రాబోవు తరా ల వారు బానిసల బ్రతకకుండా మన దేశా న్ని మనమే పాలించు కోవాలన్నా ఆకాంక్షతో స్వాతంత్రం కోసం పోరాటం చేశార న్నా రు. స్వాతంత్రం 19 47 లో సంపాదించు కుంటే 1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాం గం అమల్లోకి తెచ్చు కొన్నామని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు మన భారతదే శము ప్రపంచ దేశా లలో బలమైన దేశంగా ఆవిర్భవిస్తుం దని, ప్రతి భారతీయు డు నాటి నాయకులు ఇచ్చిన స్ఫూర్తిని, వారి ఆశయాలను ముం దుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి బాబు, మునిసిపల్ డిఈ, ఏ ఈ, మున్సి పల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, కౌన్సి లర్లు ఖాసిం, కిన్నెర కళ్యాణ్ కుమార్, కిష్టప్ప, శంకర, ఓం ప్రకాష్, మురళి, బాబ్జాన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అగళి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నియామకం



అగళి మేజర్ న్యూస్: అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా సిడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి , జిల్లా అధ్యక్షుడు సుధాకర్ వారి ఆదేశాల మేరకు అగళి మండలం కాంగ్రెస్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని కన్వీనర్ లోకేష్ తెలిపారు. అగళి మండల అధ్యక్షులు గా లోకేష్, మండల ఉపాధ్యక్షులుగా చిక్కన్న , సన్నీ రప్ప,డైరీ గోవిందప్ప, మంజునాథ్, ప్రధాన కార్యదర్శులుగా చిక్కపయ్య, మారుతి, నరసప్ప,రంగనాథ్ తిప్పేస్వామి, కార్యదర్శులు గా నరసింహప్ప,హెచ్.డి నర్సింహయ్య, వెల్డింగ్ నరసింహప్ప, హనుమం తరాయ, బి వి గౌడ, రమేష్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నింగమ్మ రాజ్ కుమార్,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడుగా రంగనాథ్, బలిజ అధ్యక్షురాలు రేణుకేశ్వర,తిమ్మారెడ్డి, కరియప్పలను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొత్తగా మండల కమిటీ లో ఎన్నికైన వారు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడతామని తెలిపారు. మాపై నమ్మకం నుంచి ఈ బాధ్యతలను అప్పగించి నందుకు సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి మరియు జిల్లా అధ్యక్షుడు సుధాకర్, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్ : అమడగూరులో ప్రభు త్వ, ప్రైవేటు కార్యాలయాలలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంక టరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మునెప్ప, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ ధనుంజయ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికా రిని అపర్ణ, సహకార బ్యాంకులో రమణా రెడ్డి, ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రభాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు శ్రీధర్ లు ఆయా కార్యాల యాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశా లలు, ప్రైవేటు పాఠశా లలో ఆయా ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థులు జాతీయ జెండాలు చేత పట్టుకుని పురవీ ధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బస్టాం డ్ ప్రాంతంలో మానవ హారం ఏర్పాటు చేసి తమ దేశభక్తిని చాటు కున్నారు.ఈ సంద ర్భంగా తహసి ల్దార్ వెంకటరెడ్డి మాట్లా డుతూ భారతదేశానికి ఎంతోమంది స్వా తంత్ర సమరయోధుల పోరాటం వల్ల మన దేశానికి పూర్తిగా స్వా తంత్రం వచ్చిందని, వారి అడుగుజాడల్లో యువత నడవాలని తాసిల్దార్ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవె న్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఖచ్చితంగా తెదేపా గెలుస్తుంది.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం

**- ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తెదేపా కృషి..**

**- కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**

**- కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరికల వెల్లువ..**



కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరిన తనకల్లు మండలం టి. సదుం యువత

**కదిరి, మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమీపిస్తుండగాఅధికార వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడానికి నాయకులు, కార్యకర్తలు క్యూ కడుతున్నారు. కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరేందుకు నియోజకవర్గంలోని గ్రామాల నాయకులు క్యూ కడుతున్నారు. ప్రతి రోజూ కందికుంట నివాసం పార్టీలోకి చేరికలతో నిండిపోతోంది..ఎన్నడూ లేనంతగా పార్టీలోకి చేరుతూ తమ సంపూర్ణ మద్దతను ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌కు ప్రకటిస్తున్నారు. శుక్రవారం కదిరి రూరల్ మండలంలో బాహ్మణపల్లికి చెందిన వైసీపీ నాయకులు పార్టీని కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరారు. చేరిన వారిలో ఆనంద్ నాయక్, రవింద్రనాయక్, ప్రేమనాథరెడ్డిలు ఉన్నారు. గాండ్లపెంట మండలంలోని వేపరాలపంచాయతీ ఆంజనేయులు ఆధ్వర్యంలో రఘునాథరెడ్డి, పాపిరెడ్డి, రమణరెడ్డి, ఇతర నాయకులు తెదేపాలోకి చేరారు. కదిరి పట్టణంలోని నిజాంవలీ కాలనీలోని 14వార్డుకు చెంది న మాజీ కౌన్సిలర్, ఇతర నాయకులు తెదేపా నాయకులు పవన్‌కు మార్‌రెడ్డి ఆధ్వర్యంలో కందికుంట సమక్షంలో తెదేపాలోకి చేరారు. గాండ్లపెంట మండలంలోని తూపల్లి వైసీపీ సర్పంచ్ సిద్దార్థరెడ్డి, ఇతర నాయకులు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, పూలమాల వేసి సన్మానించారు. తనకల్లు మండలం టి. సదుం గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ యువత పెద్ద ఎత్తున కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరగా, వారందరికీ కండువాలు ఆహ్వానించారు. అనంతరం కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా గెలుస్తుందని, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. టి.సదుం లాంటి చిన్న గ్రామంలోని ముస్లిం మైనార్టీ యువత పెద్ద ఎత్తున పార్టీలోకి చేరడం హర్షనీయమని కొనియాడారు. తెదేపా పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మసీదులలో పనిచేస్తున్న వారు, ఇమాం, మౌజన్లకు ఇల్లు మంజూరు చేసి కట్టిస్తామని, కదిరి నియోజకవర్గంలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తారన్నారు. మరో 80 రోజులలో ఎన్నికలు రానున్నాయని, మీ బూత్‌ల పరిధిలో భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని, అప్పుడు ప్రజలలో గుర్తింపు పొంది, మంచి నాయకుడిగా గుర్తింపు పొందుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతలో మార్పు రావాలని, వారి ఆలోచనలో మార్పు రావాలని ఉద్యోగాలు, ఉపాధి కోసం యువత ఎదురుచూపులలో ఉన్నారని, తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్‌బాబు, తనకల్లు కన్వీనర్ రెడ్డిశేఖర్, మాజీ కన్వీనర్ శంకర్‌నాయుడు, ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



మడకశిర మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకల ను పురస్కరించు కొని ఫోర్ వీలర్స్ డ్రైవర్లు, ఓనర్ల సంఘం శుక్రవారం ఘనంగా జరుపుకుంది. రిపబ్లిక్ డే సందర్భంగా తమ కార్యాలయం వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించి జండా వందనం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ డ్రైవర్ నర్సింహులు తన ఇంట్లో కేసరి బాత్ ను వండించి యూనియన్ కార్యాలయంలో అందుబాటులో వుంచగాకు సంఘం వారు అందరికి పంచిపెట్టారు. పతాకావిష్కరణలో సంఘం అధ్యక్షుడు సంజీవే గౌడు, సభ్యులు సైపుల్లా, రమేష్ బాబు, చిత్తప్ప, సోము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు శాఖ గ్రంథాలయం నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శాఖ గ్రంథాలయం




నందు నిర్వహించడమైనది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి గ్రంథాలయ అధికారిచే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం భారతి వైఎస్ఆర్సిపి సొసైటీ అధ్యక్షులు దివాకర్ రెడ్డి, ఎంపీటీసీ రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఈరోజు మన దేశవ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. అందుకు కారణం మన నాయకుడు ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆమోదించబడిన రోజు అదే జనవరి 26 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశదేశాలు తిరిగి ఆ దేశాలలో ఉన్న అన్ని రాజ్యాంగాలు చదివి మన రాజ్యాంగాన్ని లిఖించడం జరిగింది. ఆయన అయితేనే మన రాజ్యాంగం రాయగలరని మన దేశ నాయకులు ఆయన మేధస్సును గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు రాజ్యాంగ రచనను అప్పగించడం అయ్యిందని అన్నారు.

## కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎస్ఐ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఓడిసి ఎస్ఐ మల్లికార్జున రెడ్డి ఉత్తమ ఎస్ఐగా ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డిల చేతుల మీదుగా ఉత్తమ ఎస్సైగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఓడిసి ఎస్ఐగా విధుల్లో చేరిన, కొద్ది రోజుల్లోనే ప్రజలకు సేవలందించి, జిల్లా అధికారులు అభినందించారు. ప్రశంసా పత్రం అందు కున్న ఎస్ఐ కు పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ సేవా పతక గ్రహీతలను అభినందించిన ఎంఈఓలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిర్దేశిత ప్రణాళిక సకాలంలో పూర్తి చేసి, విధి నిర్వహణ పట్ల అంకిత భావం, నిబద్ధత ప్రతిభ చూపి 75వ గణతంత్ర దినోత్సవం సందర్భం గా జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి చేతు ల మీదుగా ఉత్తమ సేవా పతకాలు స్వీకరించిన యనమల వారి పల్లి సిఆర్ పి శ్రీరాములు, ఎంఆర్సి కార్యాలయ అకౌంటెంట్ అనితలను మండల విద్యాశాఖ అధికా రులు కిరణ్మయి, రమ ణప్ప అభినందిం చారు. తమ సేవలను గుర్తించి ప్రతిష్టాత్మ కమైన రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవా పథకాలు అందుకోవడం తమకు గౌరవప్రదంగా ఉందని సేవా పతక గ్రహీతలు శ్రీరాములు, అనిత తెలిపారు.



# ఎన్నికలు ఎంతో దూరంలో లేవు..నిర్లక్ష్యం వద్దు

**-అంతా అప్రమత్తంగా ఉండాల్సిందే.. ప్రజల్లోకి వెళ్లాల్సిందే**

**-ఓటరు జాబితాపై నిర్లక్ష్యం వద్దు**

**-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి**

**-పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ దిశానిర్దేశం**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ఎన్నికలు ఇక ఎంతో దూరం లేవని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏమరపాటుగా ఉండకుండా ప్రజల్లోకి వెళ్లాలని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఇప్పటి వరకు ఎన్ని ప్రాంతాల్లో జరిగింది.. ఇంకా ఎక్కడెక్కడ జరగలేదన్నవివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి నుంచి భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంతో పాటు ఇతర ప్రచార కార్యక్రమాల్ని వేగవంతం చేయాలని సూచించారు. సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటికే ప్రజల్లోకి బాగా వెళ్లాయని.. దీనిపై వారు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అందుకే వీటిని ఇంకా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే కాకుండా ఎక్కడెక్కడ ప్రజలకు పథకాలు అందలేదో గుర్తించి వారికి మనం అధికారంలో వచ్చాక న్యాయం చేస్తామన్న హామీ ఇవ్వాలన్నారు. అలాగే తుది ఓటరు జాబితా వచ్చిన నేపథ్యంలో దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మన పార్టీ సానుభూతిపరుల ఓట్లు ఎవైనా తొలగించారా అన్నది డోర్ టూ డోర్ చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ చిన్న పొరుపాటు ఉన్నా.. సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లాలని.. సమస్య పెద్దదైతే తానే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. వైసీపీ నాయకులు దొంగ ఓట్ల ద్వారా లబ్ధి పొందాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని.. దీనిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరోవైపు టీడీపీలోకి చేరాలని చాలా మంది అనుకుంటున్నారని.. ఇలాంటి వారిని గుర్తించి వెంటనే వారిని పార్టీలోకి తీసుకొచ్చే కార్యక్రమాలు చేయాలన్నారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో ధర్మవరంలో టీడీపీ జెండా ఎగరాలని.. చంద్రబాబు మరోసారి సీఎం కావాల్సిందేనన్నారు.

# మున్సిపల్ పార్కు, ఓపెన్ జిమ్మును ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సుందరయ్య నగర్ లో మున్సిపల్ పార్కును, ఓపెన్ జిమ్మును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఏళ్ల తరబడి సుందరయ్య నగర్ వాసుల చిరకాల కోరిక తీరినందుకు వార్డు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సుందరయ్య నగర్ లో మొత్తం ఎనిమిది లక్షలతో ఈ పార్కు జిమ్మును ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో మున్సిపల్ నిదుల నుంచి నాలుగు లక్షలు, దాతలు కోటిరెడ్డి గంగిరెడ్డి శాంతమ్మల జ్ఞాపకార్థం వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, కోటిరెడ్డి బాల్రెడ్డిలు ఇవ్వడం పట్ల వారిని ఎమ్మెల్యే అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీవాసులు ఎమ్మెల్యే కేతిరెడ్డికి పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. జిమ్ము, పార్కులోని పలు పరికరాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం చిన్నపిల్లలతో జిమ్ములో సాధన చేయించారు. మున్సిపల్ రిజర్వ్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా మున్సిపాలిటీ దాతల సహకారంతో ఈ పార్కు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు జయరాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, సీఐ సుబ్రహ్మణ్యం, వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలి

**- లయన్స్ క్లబ్ అధ్యక్షులు గూడూరు మోహన్ దాస్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు గూడూరు మోహన్దాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశాల హెడ్మాస్టర్ శైలజ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి పాల్గొన్నారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత, వివిధ పోటీలలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు లైన్స్ క్లబ్ వారు బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం మోహన్ దాస్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతోందని, ఇందులో భాగంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో తమ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వేణుగోపాలచార్యులు, సభ్యులు మెటీకాల కుల్లయప్ప, గోశే రాధాకృష్ణ, మాజీ అధ్యక్షులు చందా నాగరాజు, పళ్లెం వేణుగోపాల్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ మాజీ కమిటీ, ప్రస్తుత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ

# దేశ సేవను అలవర్చుకోవాలి

**- ఆర్డీవో రమేష్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ దేశ సేవను అలవర్చుకోవాలని ఆర్డిఓ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాటి దేశ నాయకులు తమ ప్రాణాలు అర్పించి భారతదేశానికి స్వాతంత్రాన్ని సంపాదించడం జరిగిందన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో- కతిజుణ్ కుప్రా, ఉప తహశీల్దార్లు అంపయ్య, లక్ష్మీదేవి, ఇన్చార్జ్ ఎంఆర్ఓ ఈశ్వరయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జ్ తహసిల్దార్ ఈశ్వరయ్య 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

**ధర్మవరం కోర్టులో :** పట్టణంలోని కోర్టులో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జడ్జిలు, న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల యొక్క ప్రాధాన్యతను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి శివపార్వతి, అడిషనల్ జూనియర్ రమ్య సాయి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## చదువే అన్నిటికీ ఆయుధం

**-మాజీ మంత్రి పరిటాల సునీత**



**రామగిరి మేజర్ న్యూస్:** వెంకటాపురంలోని ఎలిమెంటరీ పాఠశాలలో శుక్రవారం మాజీ మంత్రివర్యులు పరిటాల సునీత చిన్నారులతో కలిసి 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి అందరితో ప్రేమ త్యాగం వాటిపైన అవగాహన కలిగి ఉండాలని చిన్నారులకు సూచించారు. సమాజంలో చదువే అన్నిటికీ ఆయుధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ రాంపురం జెడ్పి హై స్కూల్ నందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హై స్కూల్ చైర్మన్ ఆహ్వానం మేరకు వైఎస్ఆర్సిపి నాయకులు వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ వేడుకల నందు వైయస్సార్సీపి యూత్ నాయకులు గోపాల్ రెడ్డి గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేయడమైనది. పాఠశాల వాళ్ళు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతులైన విద్యార్థులకు హై స్కూల్ తరఫున బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరువపల్లి నారాయణ, మాజీ వైస్ సర్పంచ్ వెంకటేష్, ఆంజనేయులు, రాంపురం సచివాలయం కన్వీనర్ చిన్న, అంజి, వడ్డీ శేఖర్, నారాయణ, రాంపురం, గోవిందప్ప తదితరులు, పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



**రొద్దం, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బికె పార్థసారథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కమిటీల అధ్యక్షుడు ఈ చిన్నప్పయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మండల కన్వీనర్ నరహరి, చంద్రశేఖర్, అక్బర్, ఇమామ్, దాసరి రామంజి, నాగభూషణ, నారాయణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయానికి

# మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల వితరణ

**-రూ. 50,000 ఆర్థిక సహాయం**



**ధర్మవరం మేజర్ న్యూస్** మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ వీరు ఎక్కడ ఉన్న ఎక్కడ పర్యటించిన పలువురికి ఆర్థిక సహాయాలు చేయడం ఆయన ప్రవృత్తిగా తీసుకుం టుంటారు. అందులో భాగంగా శుక్రవారం కూడా ఓ దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం కల్పించారు. రాప్తాడు నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం సిద్ధరాంపురం గ్రామానికి చెందిన పొలిమేర పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ రూ 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆలయ నిర్మాణ ధర్మకర్త రామాంజనేయులు తో పాటు మరికొందరు అనంతపురంలోని తమ వ్యక్తిగత కార్యాలయం లోకి వెళ్లి నిర్మాణ విషయంపై చర్చించగా వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పొలిమేర పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ సభ్యులతో పటు గ్రామస్తులు కూడా గోనుగుంట్ల సూర్యనారాయణకు కృతజ్ఞతలు. తెలిపారు.

## ఏపీ బిసి కమిషన్ మెంబర్‌గా శేషా చలపతి నాయుడు నియామకంపై హర్షం



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తరువాత రాష్ట్రంలో రెండవ కమి టీలో బీసి కమీషన్ వేయడం పట్ల అందు లోబీసి కమీషన్ మెంబర్‌గా పాలఎకరి కులానికి చెందిన మదనపల్లి గ్రామానికి చెందిన బీసి నాయకుడు జెన్నె శేషా చలపతి నాయుడు ఎన్నికవడం జరిగింది. ఈ సందర్భంగా జెన్నె శేషా చలపతి నాయు డుకు పాల ఎకరి కులస్తుల ఆధ్వర్యంలో నల్లమాడ మండలం దొన్నికోట గ్రామానికి చెందిన యనమల అశ్వర్థ నాయుడు, మరికొంత మంది జెన్నే శేషాచలపతి నాయు డుకు హర్షం వ్యక్తం చేస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పదవులు మరెన్నో పొంది ఉన్నత శిఖరాలు చేరుకోవాల ని వారు ఆకాంక్షించారు.

## కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చేత ప్రశంసాపత్రం అందుకున్న హరిమోహన్



కదిరి, మేజర్ న్యూస్ : భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో కదిరి డిపో నందు పర్స నల్ మేనేజరు గా పనిచే యుచున్న హరి మోహన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు చెంగల్ రెడ్డి నుండి ప్రశంస పత్ర మును అందు కున్నా రు. ఈ మేరకు పుట్ట పర్తి లో జరిగిన గణతంత్ర వేడుకలలో భాగం గా పుట్టపర్తి ప్రజారవాణా అధికారి మధుసూదన్ అందజే శారు. ఉద్యోగులకు రావాల్సిసిన బకాయిలు, ఇంక్రిమెంట్స్, సెటిల్ మెంట్స్ లో ఎప్పటికప్పుడు ఉద్యోగుల సమస్య లను పరిష్క రించా రు. హరిమోహన్ కు అవార్డు రావడము పట్ల కదిరి డిపో మేనే జరు బి.మైనోద్దీన్, ఆఫీసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## రైతు విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజ కవర్గం లో 193 చెరు వులకు నీరు నింపే కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వారం రోజులుగా పాదయాత్ర నిర్వహిం చడం జరుగుతోంది. అందులో భాగంగానే నేడు శనివారం వెంగ ళమ్మ చెర్లోపల్లి పెద్ద భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగు తుందని,ఈ బహిరంగ సభను నియోజక వర్గంలోని ఆరు మండ లాల నుంచి వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, ఎంపీ టీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు తరలి వచ్చి పాదయాత్ర బహిరంగ సభను విజయ వంతం చేయా లని నల్లమాడ జడ్పిటిసి సభ్యుడు సోమగుట రామ చంద్రారెడ్డి జిల్లా బీసీ సెల్ అధ్య క్షులు పొర కల రమణ, సింగల్ విండో అధ్యక్షుడు గంగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు రాళ్ల అనంతపురం ఫీడర్లో విద్యుత్ అంతరాయం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాళ్ల అనం తపురం సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న విద్యుత్ మరమ్మ త్తులు, అదనపు సౌక ర్యాల కల్పన కోసం చేపడుతున్న పనుల కారణంగా శనివారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని ఏ ఈ శివతేజ తెలిపారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులకు అభినందనల వెల్లువ



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలం లో వివిధ శాఖలో పనిచేస్తూ తమ విధి నిర్వహ ణలో ఉత్తమ సేవలు అందించి నందుకు 75వ గణతంత్ర దినో త్సవ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ల చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న భాస్కర్, అలాగే మండల హౌసింగ్ ఏఈ సుదర్శన్ యాదవ్, వార్డెన్ కృష్ణ నాయక్, ఉపాధి హామీ ఏపీవో అమరావతి, మండల సర్వేయర్ రాఘవేంద్ర, సచివా లయ సర్వేయర్ దర్శన్ లకు ప్రభుత్వం ఉత్తమ అవార్డులు ప్రకటించింది. 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పుట్టపర్తి లోని జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్, ఎస్పీ మాధవరెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందు కోవడం జరిగింది. అవార్డు గ్రహీతలకు మండలంలోని ప్రజాప్ర తినిధులు, అధికారు లు, ప్రజలు అభినం దనలు తెలిపారు.

## ఇనగలూరు పాఠశాలలో గణతంత్ర వేడుకలు



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇనగలూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానో ఉపాధ్యాయుడు మాధవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలాపించారు. భారత్ మాతాకీ జై అంటూ నినదించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి,సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు తదితర ఎందరో వీరుల త్యాగఫలంతో మనకు స్వతంత్రం లభించిందన్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థులు గ్రామస్తులను ఆకట్టుకున్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : భారత 75వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా కదిరి పట్టణం లోని ఆజాద్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన వేడుకలలో సమా జ్ వాది రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జండా వందనం సమర్పించారు. రాజ్యాంగం నిర్దేశించిన మౌలిక విలువలకు నిబద్ధులమై ఉండాలి. మన రాజ్యాంగ పీఠికలో పొందుప రచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఈ విలువలు మన అందరికీ పవిత్రమైనవి. వీటిని అమలు చేసే వారే కాకుండా ప్రజలందరూ కూడా వాటికి బద్ధులై ఉండాలన్నారు.తమ తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ మనల్ని సురక్షితంగా ఉంచుతున్న సైనికు లకు, పోలీసులకు శుభాకాంక్షలు. అలాగే తమను తాము ప్రమాదంలో పడేసే ముందు వరుసలో ఉన్న కార్యకర్తలకు మరియు మన గొప్ప మాతృభూమి కీర్తి కోసం కృషి చేస్తున్న ప్రతి భారతీయుడికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల కరస్పాం డెంట్ అన్వర్ ఖాన్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ములాయం బ్రిగేడ్ రాష్ట్ర అద్యక్షుడు కళ్యాణ్ కుమార్, సమాజ్వాదీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్. ఫరీదాబీ, రాయచోటి ఇన్చార్జ్ బసిరెడ్డి, జమాతే ఇస్లాం అధ్యక్షుడు అర్షద్, తంబల్లపల్లె జయ సింహారెడ్డి, పులివెం దుల ఇమాం పాఠశాల యాజమాన్యం, సమా జ్వాదీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గణతంత్ర దినోత్సవం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాల యాలు లలో శుక్ర వారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపిడిఓ శకుంతల ఆధ్వర్యంలో నిర్వ హించిన వేడుకలులో ఎంపీపీ రమణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రై జాతీయ



జెండాను ఆవిష్కరించారు.స్వాతంత్ర సమరయో ధులు చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివళులర్పిం చి, జనగనమణ ఆలాపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాదికారి కల్పనా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ పాల్గొని జాతీయ పతాకం ను ఆవిష్కరించారు.ఎమ్మార్వో కార్యాలయం లో తహశీల్దార్ రవికుమార్, పోలీస్ స్టేషన్లో యస్.ఐ లింగన్న, సొసైటీలో సింగల్ విండో ప్రెసిడెం ట్ జయ చంద్రారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఎం.ఈ.వో తీరుపాల్ నాయక్ కే.జి.బి.వి లో ఎస్ ఓ శిరీష, మోడల్ స్కూల్ యందు ప్రిన్సిపల్ రాణా ప్రతాప్, ఆంధ్ర ప్రగతి బ్యాంక్ యందు మేనేజర్ ప్రభావతి, వెటర్నరీ ఆసుపత్రిలో మల్లికార్జున, ఐసిడిఎస్ కార్యాల యంలో సర్పంచ్ పంచ రత్నమ్మలు జాతీయ పతాకంను ఆవిష్క రించారు. కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నారాయణస్వామి, ఏపివో మంజుల, కన్వీ నర్ హైదర్వలి, జే.సి.యస్ కన్వీనర్ రాజశేఖర్, డైరెక్టర్ శంకర్, సింగల్ విండో డైరెక్టర్ అదిమూర్తి, విశ్వ, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నంబులపూలకుంటలో..

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ నరేంద్ర కుమార్, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో ఆదినా రాయణ, ఎంఆర్సి కార్యాలయం నందు ఎంఈఓ గోపాల్ నాయక్, జడ్పీ హైస్కూల్ నందు హెచ్ఎం శిరీష, సచివా లయాల నందు గణతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ విశిష్టతను చాటి చెప్పారు. రాజ్యాంగ రూపకర్తలు అందించిన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని తెలిపారు. స్వతంత్ర సంగ్రామం లోని పోరాట పథాన్ని అలం బనగా చేసుకుని భార త అవని ప్రజాస్వామ్య దేశంగా నిలిపేందుకు మన రాజ్యాంగ రూప కర్తలు శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



### ఘనంగా గణతంత్ర దినోత్సవం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల లో, శుక్ర వారం75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. తాహసి ల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇతర కార్యా లయాలు, వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ విజ్ఞాన్, విజ్ఞాన్, రెయిన్బో, జీవనజ్యోతి, పాఠశాలలో ఆ పాఠశాలల కరస్పాండెంట్ల ఆధ్వ ర్యంలో జెండాను ఎగర వేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపు కున్నారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్, రామనాథరెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, ఎంఈఓ సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యా యులు, రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ వైద్యాధికారి భాను ప్రకాష్ నాయక్, అన్ని సచివాలయాలలో జెండా వందనం చేశారు. కరస్పాండెం ట్లటు, ఫక్రుద్దీన్, మస్తాన్, పిట్ట శివశంకర్ రెడ్డి, జయ సింహా రెడ్డి, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

### నల్లమాడలో



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు ఘనంగా నిర్వహిం చారు. తొలుత జాతీ య జెండా ఎగరవేసి రాజ్యాంగ నిర్మాత దేశ సేవ పునీతులైన మహ నీయులను స్మరించ డం జరిగింది. మొద టగా స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ రాజేంద్ర నాథ్, తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున, ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో కొండన్న, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాస్కర్ రెడ్డి, గ్రంథాలయంలో గ్రంథాల అధికారిని శకుంతల బాయి, కస్తూరిబా పాఠశాలలో ప్రిన్సిపాల రమాదేవి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో సుమతి, విద్యాశాఖ కార్యాలయంలో వేమ నారాయణ, రెడ్డిపల్లి పాఠశాలలో హెచ్ఎం కనుముక్కల లక్ష్మన్న, కుటాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపా ధ్యాయుడు ఆర్. చాంప్ల నాయక్, బిసి హాస్టల్ లో కానిమే నాయక్, ఆశ్రమ పాఠశాలలో సతీష్ సత్యనా రాయణ, నల్లమాడ కార్యాలయంలో సర్పంచ్ రమావతి భారతి, కార్యదర్శి జనార్దన్ రెడ్డి, దొన్ని కోటలో సర్పంచ్ రాగి నేని సరస్వతి, కార్య దర్శి రామమోహన్ పులగం పల్లిలో సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి మస్తాన్, కురుమాలలో లింగ మూర్తి, అదేవిధంగా పాత బాలాజీ పాఠశా లలు విద్యాసంస్థల అధినేత వెంకటరెడ్డి, కొత్త బాలాజీ విద్యా సంస్థల అధినేత చంద్రకళ జెండా ఎగర వేసి గణతంత్ర దినో త్సవ వేడుకల ప్రాము ఖ్యతను వివరిచారు. విద్యార్థులకు వివిధ స్థాయిలలో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థు లకు బహుమతులు అందజేసి సాంస్కృతిక కార్యక్రమాల ఎంతగా నో ఆకట్టుకున్నాయి.

### మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భం గా మండల వ్యాప్తంగా గల ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో శుక్రవారం అత్యంత వేడుకగా గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఎందరో స్వతంత్ర పోరాట యోధుల బలిదాన లు, త్యాగాలు, కారణంగా స్వతంత్ర దేశం గా ప్రకటించిన భారత దేశ ప్రజల ఆశయాలు ఆశయాల సాధన , దేశ సార్వభౌమత్వ పరిర క్షణ, స్వతంత్ర పాలన, కోసం రూపొందించిన భారత రాజ్యాంగ అమలు జరిగిన జనవ రి 26 ను ప్రతిఏటా దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతోందని స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల లో నిర్వ హించిన 75 వ రిపబ్లిక్ డే దినోత్సవ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమా పేర్కొన్నారు. రిపబ్లిక్ డే అవశ్య కతను, వాటి రూపక ల్పనకు చేసిన కృషిని విద్యార్థులకు వివరిం చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు 75వ గణతంత్ర దినోత్సవాలకు ప్రతిరూపంగా 75వ సంఖ్యలో నిలుచుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు. మండల తహసిల్దార్ నాగేంద్ర, ఎంపీడీవో కవిరాజ్, ఎంఈఓ రమణప్ప, కిరణ్మయి, సీఐ యతీం ద్ర, ఎస్సై వంశీకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనర సింహ, వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయ ఆవర ణలలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.అధికారులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# రాప్తాడు నియోజకవర్గంలో చెరువులకు నీరిచ్చింది నేనే..

- ఎమ్మెల్యే సోదరులు లాక్కున్న భూముల్ని తిరిగి తీసుకుంటాం
- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల సునీత
- సునీత సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



**రాప్తాడు, మేజర్‌న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో చెరువులకు నీరు ఇచ్చింది ఎవరంటే.. వైసీపీ వారితో సహా అంతా నా పేరే చెబుతారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నిజాన్ని దాచి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాయలు చేయడంలో దిట్టగా ఉన్నారని ఆమె విమర్శించారు. చెన్నేకొత్తపల్లి మండలం కనముక్కల పంచాయతీలో బాబు ష్యూరిటీ- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కనుముక్కలలో గ్రామస్థులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇటీవల టీడీపీ ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. వారందరికీ అమ్మకు వందనం వంటి పథకాలతో పాటు ప్రతి ఏటా రైతులకు 20వేల పెట్టుబడి సాయం గురించి వివరించారు. ఈ పథకాల ద్వారా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. మరోవైపు నియోజకవర్గంలో సాగునీటి గురించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వలన నేటికీ చాలా ప్రాంతాలకు నీరందలేదన్నారు. 2014 నుంచి 2019 వరకు నియోజకవర్గంలో ఎన్ని చెరువులకు నీరిచ్చామో అందరికీ తెలుసన్నారు. 2019లో మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉండి ఉంటే ప్రతి ఎకరం నీటితో తడిచేదన్నారు. వైసీపీ ప్రభుత్వం, మరీ ముఖ్యంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేతగాని తనం వలన నియోజకవర్గానికి సాగునీరు రాక తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇంత అసమర్థ ప్రభుత్వాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రజలకు మంచి చేయమంటే ఎమ్మెల్యే సోదురులు వారి భూముల్ని కాజేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న వీఆర్ఓ మహేష్ తప్పుడు డాక్యూమెంట్లు సృష్టించడం, రికార్డులు మార్చి ఎంతో మంది పేదల భూములు ఎమ్మెల్యే సోదరులకు దక్కేలా చేశారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వీటిన్నింటిపై విచారణ జరుగుతుందని.. ఆ భూమిల్ని తిరిగి బాధితులకు అందజేస్తామన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వీఆర్ఓ మహేష్ పై కచ్చితంగా విచారణ జరుగుతుందని.. జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అభివృద్ధి చేయాలంటే.. దానికి కూడా కప్పం కట్టాలని డిమాండ్ చేసే స్థాయికి ఎమ్మెల్యే సోదరులు ఎదిగారన్నారు.

కనుముక్కల గ్రామంలో వైసీపీకి షాక్.. వంద మంది టీడీపీలో చేరిక

చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామంలో వైసీపీకి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన సుమారు 45 కుటుంబాలవారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. అందరికీ కండువాలు కప్పి సునీత వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మీరు కొత్తగా పార్టీలోకి వచ్చారన్న భావనతో ఉండద్దని.. ఎన్నికల్లో చురుగ్గా పని చేయాలన్నారు. టీడీపీ నాయకులు వారిని కలుపుకుని పోవాలని సూచించారు. మనందరి లక్ష్యం ఒక్కటేనని రాప్తాడుతో పాటు రాష్ట్రంలో టీడీపీ జెండా ఎగరాలన్నారు. వైసీపీలో కొందరు నాయకుల పెత్తనంతో తమకు ఎలాంటి న్యాయం జరగలేదని అందుకే పార్టీ మారుతున్నట్టు చెప్పారు. పరిటాల సునీతతోనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు. పార్టీలోకి చేరిన వారిలో పొప్పురాతి ఉమామహేశ్వర్, మాజీ సర్పంచ్ నాగరత్నమ్మ, దాసరి సత్యనారాయణ, దాసరి చిన్న నరసింహులు, తలారి పుల్లప్ప, బెస్త శ్రీరాములు, గంగినేపల్లి ఆదెప్ప, తలారి నాగప్ప, తలారి నారాయణ, బెస్త చంద్రమోహన్, గోసల ఆంజనేయులు, తలారి రాజమ్మ, తలారి చంద్ర, తలారి నరసింహులు, గంగినేపల్లి ఎర్రిస్వామి, బెస్త సాయి, బెస్త పోతలయ్య, బెస్త హరి, చాకలి గంగాధర్, గంగినేపల్లి కిరణ్, కోట్ల ప్రవీణ్, వెట్టి రఘు, పి జయరాం, పి రామాంజనమ్మ, పి వెంకటేశ్వర్లు, మనోహర్, షేక్షావలి, పేరూరు వెంకటేష్, పేరూరు సుభద్ర, జూటూరు యశ్వంత్, శరభ ఇంద్ర, శరభ స్వాతి, తలారి లక్ష్మి, గోశాల నేలకోటప్ప, దాసరి చిన్న, మద్దిలేటి జయరాం, మద్దిలేటి గంగాదేవి, పెమ్మల గంగాద్రి, పెమ్మల శాంతమ్మ, గిరక కట్టమ్మ, గోసల నేల కోటమ్మ, చాకలి నరసింహులు, చాకలి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన బుక్కపట్నం ప్రజలు

- కృష్ణా జలాలలో పారే ప్రతినీటి చుక్కలో వైయస్సార్ బ్రతికే ఉన్నాడు…
- పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి
- వేలాదిగా తరలివచ్చి మద్దతు పలికిన రైతులు మహిళలు....





**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను పుట్టపర్తి నియోజకవర్గం లోని 193 చెరువులకి నీరు నింపే లక్ష్యంతో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేపట్టిన వైయస్సార్ రైతు విజయ సంకల్పయాత్ర 8వ రోజు బుక్కపట్నం మండలంలోకి ప్రవేశించింది ఎమ్మెల్యే చేపట్టిన పాదయాత్రకి బుక్కపట్నం ప్రజలు వైకాపా నేతలు రైతులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు మహిళల మంగళహారతుల నడుమ బుక్కపట్నం ప్రధాన తేరు కూడలి నందు గజమాలతో సన్మానించారు పాద యాత్ర సందర్భంగా ఎమ్మెల్యే అక్కచెల్లెమ్మలను అవ్వతాతలను చిన్నపిల్లలను ఉత్సాహంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుంటూ చిరు దరహాసంతో ముందుకు సాగారు ఎంపీడీవో ఆఫీసులో ఏర్పాటు చేసిన భోజన సమయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత నిత్య కరులతో అల్లాడుతున్నటువంటి అనంతపురం రైతాంగం కోసం హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కృష్ణా జలాలను కాలువల తవ్వించి రిజర్వాయర్లు ఏర్పాటు చేసి రైతుల ప్రయోజనం భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసే ఘనత వైయస్సార్ కి దక్కుతుందని రాజశేఖర్ రెడ్డి మరణానంతరం త్రాగునీరు అందించలేని ప్రభుత్వాలు రావడం దురదృష్టకరమన్నాడు 600 ల హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తూనే కరువు తాండవించడం మొదలుపెట్టిందన్నారు పశువులను సంతకు తరలించే పరిస్థితి ఏర్పడి వేలాది రైతు కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు ఆనాడు ప్రతిపక్ష హెూదాలో మారాల ల పాదయాత్రలో ఉన్న ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 193 చెరువుల గురించి వివరించడం జరిగిందన్నారు వెంటనే స్పందించిన సీఎం జగన్మోహన్ రెడ్డి నల్లమాడ బహిరంగ సభలో 193 చెరువులకు నీరు నింపే హామీ ఇచ్చి నేడు 864 కోట్లతో రైతుల కళ నెరవేరుస్తున్నాడని 193 చెరువులు నిండి పండే పచ్చని పంటల్లో పారె నీటి ప్రతి చుక్కలో రైతులు పండించే ప్రతి ధాన్యపు గింజ లొ వైయస్ రాజశేఖర్ రెడ్డి బ్రతికే ఉన్నారు అని తెలియజేయ టానికి ఇది ఒక ఉదాహరణ కాబోతుందని అన్నారు పంటలు పండించిన తర్వాత జగన్మోహన్‌రెడ్డిని పిలుచుకొని వచ్చి పంచభక్ష పరమాన్నాలు పెట్టి ఆయనకు కృతజ్ఞత తెలుపుతామని రెండోసారి సీఎం గా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండలం ఎంపీపీ శ్రీధర్ రెడ్డి జెడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి బుక్కపట్నం మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పార్వతీ పతంజలి సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు ఎంపీటీసీలు నీలూరి పద్మావతి ఈశ్వర్ మైనార్టీ మండల కన్వీనర్ ఖాదిర్ భాష యువ నాయకులు చిట్ర నారాయణ స్వామి మండల ప్రధాన కార్యదర్శి పసల నాగభూషణ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కదిరి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మన్మథ రావు శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తి రాక సందర్భంగా ఆల య కమిటీ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఏవీ నరసింహాచార్యులు, ఏ కుమార రాజాచా ర్యులు, ఏడి అంజన కుమార్ఆచార్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజలు పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి కుటుంబ సభ్యులు పూజలు అనంతరం స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు. ఆపై న్యాయమూర్తిని మాలలు వేసి శాలువ లతో సత్కరించి, స్వామి వారి చిత్రప టాన్ని బహుక రించారు. న్యాయ మూర్తి వెంట ఆర్డీవో వంశీకృష్ణ, పోలీస్ సిబ్బందితోపాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఫైనల్లో మార్పూరి వాండ్లపల్లి జట్టు విజయం



తనకల్లు,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సింగిరి వాండ్లపల్లి లో ప్రజా హాస్పిటల్ చెరు కూరు మధు ఆధ్వ ర్యంలో వారం రోజులు గా నిర్వహిస్తున్న ఈ క్రికెట్ మ్యాచ్‌లో శుక్రవారం మార్పురీ వాండ్లపల్లి, గుంజువారి పల్లి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మార్పూరి వాండ్ల పల్లి టీం గెలుపొం దింది. నియోజవర్గం వైకాపా సమన్వయ కర్త మక్బూల్ అహ్మద్ చేతుల మీదుగా బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పేరు మీద క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించి ఫైనల్ మ్యాచ్ వరకు వారికి సహకరించి విన్నర్స్ కి రూ.20000 రన్నర్స్ కి రూ. 10000 వేలు, సీల్డ్ లతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ఎంకరే జ్ చేస్తున్న చెరుకూరు మధుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, కొండ మల్లికా ర్జున, దొరస్వామీ, మాజీ ఎంపిటిసి ఆది, మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు క్రీడాకా రులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో గణతంత్ర వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు ఎల్ ఎం ఉమమోహన్ రెడ్డి విచ్చేసి జండాను ఎగురవేసి జండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎల్ ఎం. మోహన్ రెడ్డి, ఉపగ్రంథాలయ అధికారి వి. సుబ్బరత్నమ్మ, శివశంకర్ ప్రసాద్, ఇంతియాజ్ అహమ్మద్, రామాంజనమ్మ,మల్లికార్జున,బాషా, కావేరి, నాగమణి,హేమమాలిన, శిరీష, ఉజ్జినేశ్వరి, సరస్వతి,బాలచంద్ర, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**-ఉమర్ ఖాన్‌కు పలువురి అభినందనలు**
**-ముఖ్య అతిథిగా విచ్చేసిన బికే పార్థసారథి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సామాజిక సేవకుడు ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిర్యానికి విశేషా స్పందన లభింజింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్య సాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె ప్రార్థసారథి విచ్చేసి ప్రారంభిచారు. సప్తగిరి హాస్పిటల్ – బెంగళూరు నెం.15, చిక్కసంద్ర, హెసరెఘట్ట మెయిన్ రోడ్, బెంగళూరు వారి సహకారంతో ఉచిత గుండె జబ్బులు, న్యూరో సర్జరీ, కిడ్ని స్టోన్ మరియు క్యాన్సర్ శిబిరము ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం మైనారిటీ షాదీ మహల్ గోరంట్లలో జరిగింది. అనంతరం పార్తసారథి మాట్లాడుతూ సామాజిక సేవకుడు మైనార్టీ నాయకుడు ఉమర్ ఖాన్ సామాజిక సేవలు అమోఘంగా చేస్తున్నారని గతంలో కోవిడ్ మహమ్మారి సమయం లో కూడా కోవిడ్ బాధితులకు సహాయ సహకారాలు అందజేశారని, ఉమర్ ఖాన్ సామాజిక సేవలను గోరంట్ల పట్టణ పురప్రముఖులు ప్రశంసించారు. సప్తగిరి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల బెంగళూరు కు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశ్రీ వర్తించు విధంగా సదుపాయాలు ఉన్నవి వివిధ ప్రత్యేక వైద్య సదుపాయాలతో అన్ని వర్గాల ప్రజలకు అద్భుతమైన చికిత్సను అందిస్తున్నది ఈ ఆసుపత్రి, దీని ద్వారా చాలా మంది రోగులు ప్రయోజనం పొందుతున్నారు. గుండె సంబంధిత సమస్యల లక్షణాలు మెట్లు ఎక్కేటప్పుడు, నడిచేటప్పుడు, ఆటలాడినపుడు ఆయాసం రావడం, ఎక్కువగా చమట పట్టడం, శ్వాస తీసుకోవడంలో సమస్య ఉన్నవారు మరియు పుట్టినప్పటి నుండి గుండె సమస్య, గుండె పెరుగుదల లేని పిల్లలు మూత్రపిండ సంబంధిత సమస్యల లక్షణాలు మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది, కిడ్నిలో స్ఫటికలు(రాళ్ళు), మూత్రవిసర్జన సమయంలో మంట, రక్త స్రావం, హెర్నియ ఇతరితర సమస్యలు, నరాల సంబంధిత లక్షణాలు వెన్ను నొప్పి, మెడ నొప్పి, మెదడులో గడ్డ (బ్రెయిన్ ట్యూమర్). పై సమస్యలతో బాధపడుతున్న వారికి గుండె సమస్య, నరాల సమస్య, కిడ్నిలో రాళ్ళు ఉన్నవారికి ఈ శిబిరములో నిపుణులైన వైద్యుల సలహా మేరకు ఉచితంగా షుగర్.బి.పి. ఇ.సి.జి, ఎకో–స్కానింగ్ చేశారు. దాదాపు 500 మందిని చెకప్ చేశారు. ఆపరేషన్‌కు ఎంపికైన దాదాపు రోగులకు సప్తగిరి హాస్పిటల్కు వెళ్ళేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే విధంగా తేదీ ని ప్రకటిస్తామని వివరాలకు సప్తగిరి హాస్పిటల్స్- ఆలూరు శేఖర్ 9980527425, జయవర్ధన్ గౌడ్ – 9052789871 సంప్రదించాలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 15మంది సప్తగిరి సూపర్ స్పెషాలిటీ వైద్యులు వైద్య చికత్సలు చేశారు. కార్యక్రమం అనంతరం డాక్టర్లకు సామాజిక సేవకులకు దుశాలువాతో సత్కరించారు. వైద్య పరీక్షలకు విచ్చేసిన వారికి భోజన వసతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేదీపా మండల ప్రధాన కార్యదర్శి మల్లా పల్లి మొహమ్మద్, అశ్వత్త రెడ్డి, మలసముద్రం సర్పంచ్ సువర్ణమ్మా, వేణు రాయల్స్, బొబ్బిలి రామ్ మోహన్, తిప్పుసుల్తా సంఘ జాతీయ అధ్యక్షులు ఫరూక్, ఉమర్, రక్తదాన సంఘ అధ్యక్షులు షేక్ షబీర్ చంద్ ఫయాజ్, మల్లి, రొద్దం వెంకట రెడ్డి, బొట్టు శ్రీనివాసులు, సప్తగిరి సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ యశ్వంత్, డాక్టర్ సుప్రీత, డాక్టర్. మురళీ కృష్ణ, డాక్టర్ ఝలక్, డాక్టర్ నెలన్, డాక్టర్ భరత్, డాక్టర్ హరిప్రియ కార్డియాలజీ తదితరులు పాల్గోన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలి

**- మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాంరెడ్డి, శంషాద్ బేగం, మాజీ మున్సిపల్ చైర్మన్లు, పట్టణ వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జులు పాల్గొన్నారు. అనంతరం బండి శేషన్న మాట్లాడుతూ దేశం నాకేమి ఇచ్చింది అని అనకుండా, దేశానికి నేను ఏమి చేశాను అన్న ఆలోచనతో వెళ్లినప్పుడే అది నిజమైన దేశభక్తి అవుతుందని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన వృత్తికి న్యాయం చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశలో మరింత అడుగు వేయాలని తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను, ప్రతిభ కనబరిచిన కార్యాలయ సిబ్బంది, అధికారులను, సచివాలయ సిబ్బందిని ప్రశంసా పత్రం తో పాటు అందరిని ఘనంగా శాలువాతో కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, చైర్మన్, వైస్ చైర్మన్లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఆర్టీసీ డిపో కార్యాలయంలో :** పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో డిపో మేనేజర్ సత్యనారాయణ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం డిపోలో అత్యధిక కేఎంపిఎల్, అత్యధిక ఈ పీకే తెచ్చిన డ్రైవర్లను, కండక్టర్లను,గ్యారేజ్ సిబ్బందికి,కార్మికులకు ప్రశంసా పత్రాలు క్యాష్ అవార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, యూనియన్ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థిని డిగ్రీ ఫలితాలలో ప్రతిభ కనబరిచింది. కళాశాల జువాలజీ విభా గంలో చదువుతున్న ఎం. బ్లెస్సీ విరోనిక అనే విద్యార్థిని డిగ్రీ మూడు సంవత్సరాల ఫలితాలలో మొదటి ర్యాంకు సాధిం చింది. ఈ విద్యార్థిని చాగారి జగదీశ్వరరెడ్డి మెరిట్ క్యాష్ అవార్డు కు ఎంపికైంది. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి విద్యార్థి దేశాభివృద్ధికి పాటుపడాలి..

**- షిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప**
**- ఘనంగా గణతంత్ర వేడుకలు...**
**-అలరించిన చిన్నారుల నృత్య కృత్యాలు..**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల అధినేత ముత్యాలప్ప జాతీయ జెండా ఎగురవేసి జండా వందనం చేశారు.



ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు .అలాగే ప్రతి విద్యార్థి దేశ సేవకు దేశాభివృద్ధికి తోడ్పడేలా బాధ్యతలను కలిగి ఉండాలని ఆయన సూచించారు. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది .పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఉపాధ్యాయులకు బహుమతులను అందించి వారిని అభినందించారు. అలాగే చిన్నారులు పలు నృత్యాలను ప్రదర్శించడం జరిగింది .ఆ నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు శ్రీరంగాపురంలో ఉచిత గుండె వైద్య శిబిరం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్ అనంతపురం ఆధ్వర్యంలో 28వ తేదీ ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తారని సర్పంచ్ సాహితి రెడ్డి, మారుతి రెడ్డి తెలిపారు. శ్రీరంగాపురం గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించు ఉచిత గుండె వైద్య శిబిరంలో ఉచితంగా జి ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, 2డి ఎకో నిర్వహించబడనని ఆదివారం 28వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రభుత్వ పాఠశాల నందు నిర్వహించబడనని ఈ క్రింది సమస్యలతో ఉన్నవారు వచ్చి ఉచితంగా చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. (గుండెనొప్పి/ చాతినొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట, చాతిలో బరువుగా ఉండటం, చెమటలు పట్టడం) ఇలాంటివి ఏమైనా సమస్యలుంటే ఉచిత గుండె వైద్య శిబిరంలో చూపించుకోవాలని తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**–అందరిని ఆకట్టుకున్న శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గ్రామాలలోనీ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయంలో మరియు గ్రామ సచివాలయంలో 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడుతూ దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, భారతమాతకు జేజేలు పలుకుతూ ప్రభుత్వ కార్యాలయంలో సంబంధించిన అధికారులు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, స్టేషన్లు ఎస్సై వారి వారి ఆఫీసుల వద్ద జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం కరెస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ మన రాజ్యాంగ నిర్మాతలు మన కల్పించిన హక్కులు విధులు గురించి భారత పౌరులుగా మనము చేయవలసిన బాధ్యతల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 100అడుగుల పొడవైన జాతీయ పథకంతో ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమంలు ప్రజలను విద్యార్థులను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. ఇందులో రైతుల పడుతున్న కష్టాల గురించి మరియు మహిళల యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థిని విద్యార్థులు నృత్య రూపంలో ప్రదర్శించారు. ప్రదర్శనలో వీక్షకులకు కండతడ పెట్టించాయి. ఈ కార్యక్రమంలలో ప్రభుత్వ ఉద్యోగస్తులు, నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగం సక్రమంగా అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించండి

### - అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకుల పాలాభిషేకం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగాన్ని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సక్రమంగా అమలు చేసేలా బుద్ధిని ప్రసాదించాలని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కులప్ప మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో మాల మాదిగ ఉపకులాలకు రావలసిన వాటా సక్రమంగా అందకుండా నవరత్నాల పేరుతో సీఎం జగన్ మాల మాదిగలను మోసం చేశారని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ మూడు ముక్కలు చేసి ఒక పైసా నిధులు ఇవ్వకుండా, ఎస్సీ ఎస్టీ సభ్యుల నిధులను పక్కదారి పట్టించారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేసి మరోవైపు విజయవాడలో సీఎం జగన్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం పేరుకు గొప్పలు చెప్పుకోవడానికి అని అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య దీవెన పథకాన్ని ఈ ప్రభుత్వం పేరు మార్చి జగనన్న విదేశీ విద్యా దీవెన గా పేరు మార్చి అంబేద్కర్ను అవమానించారని . ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేసిన వైసిపి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర వచ్చాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హెచ్ రామచంద్ర, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిమ్మాపురం ఉదయ్ కుమార్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి సంపత్ కుమార్, అనంతపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రాయంపల్లి వెంకటేష్, అక్కులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ పరిధి లోని ఎరుకుల వాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సి పాల్ యం.యస్ కిరణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో జనవరి 26, 1950వ సంవ త్సరం భారతీయు లందరం గుర్తు పెట్టుకోవాల్సిన అతి ముఖ్య మైన రోజు అని, 200 సంవత్సరాలపాటు బ్రిటీష్ వారి పరిపా లనలో మగ్గిన మన దేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటివ రకూ మనదేశ పరిపా లనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశా న్ని మనమే పరిపాలిం చుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయా రు చేసుకోవాల్సి వచ్చింది. గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అర్థంఅని వివరిం చారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి పాటలకు చేసిన నృత్యాలు అలరించా రు. ఇదే సందర్భంలో పలు ఆటలపోటీల్లో ప్రతిభకనబరచిన విద్యార్థులకు ప్రిన్సిపా ల్ చేతులు మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదం డ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయండి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం నుండి నేడు ఉదయం10.30 గంటల కు 6 మండలాల నుంచి అత్యధికంగా తరలి వెళ్లి నారా చంద్రబాబు నాయుడు ఉరవకొండలో జరుగు రా... కదిలిరా బహిరంగ సభను" విజయవంతం చేయాలని దిసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలం నరస నాయుడు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అనంతపురం పార్లమెంట్ ఉరవకొండ నియోజకవర్గం లో రా కదలిరా బహిరంగసభకు శింగనమల నియోజకవర్గ 6 మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు బయలుదేరి విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జి.శ్రీనివాస్



అగళి మేజర్ న్యూస్ :అగళి గ్రామానికి చెందిన శ్రీనివాసులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ చేతుల మీదుగా గురువారం నియామక పత్రాన్ని అందుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఇందుకోసం సహకరించిన సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి కి , జిల్లా అధ్యక్షుడు సుధాకర్ కు,బి బ్లాక్ అధ్యక్షుడు త్యాగరాజు కి,అగళి మండలం కన్వీనర్ లోకేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

# 28న కదిరిలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పర్యటన

### - మాజీ పీసీసీ అధ్యక్షులు సాకే శైలజానాథ్



కదిరి, మేజర్న్యూస్ : దివంగత నేత వైఎస్ రాజశేఖర్రెడ్డి తనయ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిళ ఈ నెల 28న ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించడం జరుగుతోందని, అందులో భాగంగానే అదే రోజు సాయంత్రం 4గంటలకు కదిరి పట్టణానికి రానున్నారని మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్బీ అతిథి గృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షురాలు షర్మిళ రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ఉమ్మడి అనంతపురంలో జిల్లాలో పర్యటించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం, వివిధ వర్గాల పురోభివృద్ధి కోసం జరుగుతున్న పోరాటంలో కాంగ్రెస్ పార్టీ, నాయకులు పాల్గొంటారన్నారు. ప్రత్యేకించి రాయలసీమ ప్రాంత అభివృద్ధి, అనంతపురం జిల్లాకు నీళ్లు, ఇతర సమస్యలపై అధ్యక్షురాలి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పీసీసీ అధ్యక్షురాలి పర్యటనను జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు, ప్రజలు పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. షానవాజ్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీహరిప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ డ్రైవర్గా నరసప్ప..



మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర డిపోకు చెందిన డ్రైవర్ నర్సప్పకు ఉత్తమ డ్రైవర్ గా ప్రశంసా పత్రం కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా అందుకున్నారు. 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పుట్టపర్తి పోలీస్ ఫేవరెట్ గ్రౌండ్లో జరిగిన వేడుకల్లో రీజినల్ మేనేజర్ సమక్షంలో ఈ అవార్డును నరసప్ప అందుకున్నారు. మడకశిర ప్రాంతంలో అత్యధిక మంది ప్రయాణికులను పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లడంలో ఈయన చూపిన చొరవ మూలన ప్రథమ స్థానంలో ఉండడం విశేషం. ముఖ్యంగా తిరువన్నామలై, ధర్మస్థలం, తదితర పుణ్యక్షేత్రాలకు అత్యధిక స్థాయిలో ప్రయాణకులను తీసుకెళ్లడంలో ఇతను ప్రథమ స్థానం సాధించడంతో ఈ ప్రశంసా ప్రాంతాన్ని అందుకున్నారు. మడకశిర డిపో డిఎం కూడా ఈయన్ని అభినందించారు.

## ఉత్తమ తహశీల్దార్గా అవార్డు



రొళ్ల, మేజర్, న్యూస్ : రొళ్ల మండలం తహసీల్దార్ హసీనా సుల్తాన అందించిన సేవలకు ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.అవార్డు అందుకోవడం పట్ల మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, రెవిన్యూ, ఉద్యోగులు హర్షం తో అభినందనలు తెలిపారు.

## స్టాఫ్నర్స్కు ఉత్తమ అవార్డు

రొళ్ల, మేజర్, న్యూస్ : రొళ్ల మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ మంజుల అందించిన సేవలకు ఉత్తమ స్టాఫ్ నర్స్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.అవార్డు అందుకోవడం పట్ల మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, ఆసుపత్రి ఉద్యోగులు హర్షం తో అభినందనలు తెలిపారు.మరింత సేవలు అందించి మరో ఉత్తమ అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు.



## కూలీలతో మాటామంతి కార్యక్రమంలో బండారు శ్రావణి



గార్లదిన్నె జనవరి 26 మనం న్యూస్ : మండల పరిధిలోని పంట చేనులలో రైతు కూలీలతో బండారు శ్రావణిశ్రీ మాటామంతి కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణిశ్రీ మాట్లాడుతూ రాష్టాన్ని అభివృద్ధి గాకుండా ముఖ్యమంత్రి జగన్ పరిపాలన చేశారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారంటీ కర పత్రాలు ఇచ్చి, పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చల్ల నాగరాజు , గుత్తాహరి, చిదంబర దొర సామల మధు, విశ్వనాథ,రాయుడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చంద్రబాబు బహిరంగ సభకు తరలిరండి



శింగనమల మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గం శింగనమల మండలం నుంచి అత్యధికంగా తరలివెళ్లి నారా చంద్రబాబు నాయుడు ఉరవకొండలో జరుగు "రా... కదిలిరా బహిరంగ సభను విజయవంతం చేద్దామని తెలుగుయువత రాష్ట్రఅధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అనంతపురం పార్లమెంట్ ఉరవకొండ నియోజకవర్గంలో రా కదలిరా బహిరంగసభకు శింగనమల మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు బయలుదేరి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప ,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, తెలుగు రైతు పార్లమెంట్ అధికార ప్రతినిధి తలారితిప్పన్న, శింగనమల మండల తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, ప్రసాద్ నాయక్, సతీష్ రాయల్, దండు ప్రకాష్, డీలర్ శీనాయక్,, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గణతంత్ర వేడుకల్లో ఆలూరు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: విజయవాడలో శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తెలిపిన ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆతిథ్యం ఇచ్చిన ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యా మందిర్‌లో గణతంత్ర దినోత్సవం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ శ్రీ సరస్వ తి విద్యా మందిర్ లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకులు వేశాదారుణలతో ఆట, పాటలులతో, 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ జాతీయ రహదారి యందు మానవహారం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా చైర్మన్ సనత్ కుమార్, కరస్పాండెంట్ గణతం త్ర దినోత్సవం విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



మడకశిర మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవంను పురష్కరించుకొని బిజెపి పార్టీ శ్రేణులు శుక్రవారం పట్టణంలోని పెనుకొండ రోడ్డులో వుంటున్న పార్టీ కార్యాలయం ఆవరణంలో ఘనంగా జరుపుకున్నారు. తొలుత ముమ్వన్నెల పథకాన్ని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా పార్టీలకు అతీతంగా ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేశారు. స్వాతంత్ర్య సాధనలో సుభాష్ చంద్ర బోస్, ఝూన్సీ లక్ష్మీబాయి, రణా ప్రతాప్ సింగ్,భగత్ సింగ్,అల్లూరి సీతారామరాజు ఎందరో వీరుల త్యాగఫలం మనకు స్వతంత్రం సిద్దించిందన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంచార్జ్ కెఆర్.వి. గుప్తా, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు, కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డ్ కన్వీనర్ సుబ్బరాయుడు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నారాయణప్ప , పట్టణ ఉపాధ్యక్షుడు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, బాణుడస్ నరసింహప్ప, విరుపాక్షి , తిప్పన్న పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ శాఖ కార్యాలయంపై ఎగరని జాతీయ జెండా



నల్లమాడ, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహిం చుకుంటున్న సందర్భం లో నల్లమాడ మండ లంలోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయం పై జాతీయ జెండాను సంబంధిత శాఖ అధికారులు ఎగరవేయ కపోవడం చేత కార్యాలయం ఆవరణంలో వచ్చిన ప్రజలు ఆ కార్యాలయం పైకి చూసి జెండా ఎగరవేయ లేదని ప్రశ్నించు కోవడం కనిపించింది. అయితే మం డలంలో సచివా లయాల్లో పనిచేసే ఆ శాఖ సంబంధించిన అధికారులు ఉన్న జాతీయ జెండాను ఎగరవేయ కపోవడంలో ఎంత నిర్లక్ష్యం తెలియాల్సి ఉంది.

ఈ విషయం పై గృహ నిర్మాణ శాఖ అధికారి సుమను వివరణ కోరగా...మా కార్యాల యం మీద జాతీయ జెండా ఎగరవేయ లేదని, జిల్లా కేంద్రం పుట్టపర్తిలో నిర్వహి స్తున్న పెరేడ్ కార్యక్ర మాలలో పాల్గొనాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో తాము పుట్టపర్తిలో ఉన్నట్లు పేర్కొన్నారు. జాతీయ జెండా ఎగురు వేయకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గణతంత్ర వేడుకలు..

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ హమీద్ భాష, డిప్యూటీ తహశీల్దార్ రవి, సిబ్బందితో పాటుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై వెంకట నారా యణ, సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. అదేవిధంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ తాతం జగన్మో హన్, ఎంపీడీఓ రామ నాయక్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో, పాఠశాలలో, ఆఫీసుల నందు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు.



# రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే టిడిపి, జనసేనతోనే సాధ్యం

**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే అది టిడిపి జనసేన తోనే సాధ్యమవుతుందని ముఖ్యంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతేనే సాధ్యపడుతుందని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గం ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి. జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో యాదవ కల్యాణమండపం నందు జయహెూ బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి. మడకశిర పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం వాల్మీకి సర్కిల్ నుండి యాదవ కళ్యాణ మండపం వరకు బైకు ర్యాలీ నిర్వహిస్తూ జయహెూ బీసీల కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది సంఖ్యలో పసుపు జెండాలు . జనసేన జెండాలు చేతిలో పట్టుకొని తరలి వెళ్లారు , వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడమే లక్ష్యమని బీసీ నేతలు చెప్పారు. పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో జయహెూ బీసీ' సదస్సు జరిగింది . తొలుత ఎన్టీఆర్, జ్యోతిబా పూలే చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి జిల్లా అధ్యక్షుడు పార్థసారథి' మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ 74 బీసీ వర్గాలు, 5 వేల మంది బీసీ సోదరులపై జగన్ ప్రభుత్వం దాడి చేసింది అని విమర్శించారు. ఆరోగ్యశ్రీ తో పాటు 32 సంక్షేమ కార్యక్రమాలు ఆపేసి బీసీలను మోసం చేశారన్నారు. చంద్రబాబు లక్ష సైకిళ్ళు కొనుగోలు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తే వాటిని గోడౌన్లలో పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద వాడికి కడుపు నింపే అన్నా క్యాంటీన్లు మూసేశారు అన్నారు. చంద్రన్న భీమా ద్వారా ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షలు, సహజ మరణానికి 2 లక్షలు ఇచ్చాము వాటిని రద్దు చేశారు. సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, రంజాన్ కానుక తెలుగుదేశం పార్టీ ఇస్తే వాటిని రద్దు చేసి పేదలకు పండుగలను దూరం చేశారు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిది వంటి అన్ని పథకాలు గాలికి పోయాయనీ జగన్ రెడ్డి ఎక్కడ బటన్ నొక్కుతున్నాడో, ఎవరెవరికి పడుతున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. . రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే టిడిపి - జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావాలి రాష్ట్రానికి చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలి అని తెలియజేశారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక 26 మందికిపైగా బీసీలు హత్యకు గురయ్యారని, 650 మంది టీడీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధుల నుంచి సుమారు రూ.34 వేల కోట్లు మళ్ళించారని ఆరోపించారు. బీసీలు, మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములను రాష్ట్రంలో వైసీపీ నేతలు దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని చెప్పారు. బీసీలకు ఇచ్చిన నామినేటెడ్ పదవులు కేవలం అలంకారప్రాయంగానే ఉన్నాయన్నారు. . బీసీలు బలహీనులు కాదని, వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అబ్జర్వర్ పార్థసారథి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాసమూర్తి, అంబిక లక్ష్మీనారాయణ'జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణ , రొద్దం నరసింహులు, కౌన్సిలర్లు . శ్రీనివాసులు. హనుమంతు. ఉమాశంకర్. సీనప్ప. జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్ . తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు. రిటైర్డు, ఉద్యోగి మల్లికార్జున సర్పంచ్ నాగరాజు . కన్వీనర్లు లక్ష్మీనారాయణ మనోహర్ ' . డాక్టర్ కృష్ణమూర్తి . బేగార్లపల్లి రవి. పాల్గొన్నారు.



## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అనుస రిస్తున్న రైతు, కార్మిక విధానాలను నిరసిస్తూ శుక్రవారం సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వ ర్యంలో పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి అంబేద్కర్, జీవి మాను సర్కిల్, ఎగ్ బాల్ రోడ్, టవర్ క్లాక్, మీదుగా కాలేజ్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను సవరించిందని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయడంలో విఫలమైందన్నారు. మరోవైపు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా చర్యలకు పాల్పడుతుందని అన్నారు. బిజెపి విష వలయం నుండి రాజ్యాం గాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్య క్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి, నాయకులు వివి రమణ, శివన్న, వేమన్న, శ్రీరాములు, సీఐటీయూ నాయకులు జివెల్ నరసిం హులు, జగన్మోహన్, రామ్మోహన్ మున్సి పల్ వర్కర్స్ యూని యన్ నాయకులు లక్ష్మీనారాయణ, తిరుపాలు, బాలకృష్ణ, జనార్ధన, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ , జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవాపథకం అందుకున్న ఏఎస్ఐ

బుక్కపట్నం మేజర్ న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా సేవ పురస్కారాన్ని అందుకున్న బుక్కపట్నం పోలీస్ స్టేషన్ లో పనిచేయుచున్న ఏఎస్ఐ రమణ ఉత్తమ సేవ పథకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.



## కేంద్రమంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న పశువైద్య సహాయకుడు విజయ్‌కుమార్



తనకల్లు, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని బొంతలపల్లి పశు వైద్య సహాయకుడుగా పనిచే స్తున్న విజయకుమార్ నాయక్ శుక్రవారం ఢిల్లీలో నిర్వహించి గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు ఎంపిక కావడం తోపాటు ఉత్తమ సేవలందిస్తున్నారని గుర్తించి కేంద్ర మంత్రి పురుషోత్తం రూప్ల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోడం జరిగింది. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ పశు వైద్య శాఖ సంబం ధించి శ్రీ సత్య సాయి జిల్లా నుండి తనకల్లు మండల వాసికి ఈ అవకాశం వచ్చినం దుకు గర్వంగా ఉందని, ఢిల్లీలో మంత్రి చేత ప్రశంస పత్రం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, సహకరించిన ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెపరెపలాడిన ముమ్వన్నెల జెండా

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో తహసిల్దార్, గ్రంథాలయం, వ్యవ సాయ, వెలుగు, పంచాయతీ కార్యా లయాల తో పాటు పోలీస్ స్టేషన్ , జూని యర్ కళాశాల, ప్రభు త్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో అంగ న్వాడి కేంద్రాలలో 75 వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరిం చుకొని జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవర ణలో ఎంపీపీ కౌసల్య జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ స్వేచ్ఛ జీవితాలకు ఎందరో అమరవీరుల త్యాగాలు దాగున్నాయని, వాటన్నిటినీ మననం చేసుకుంటూ స్వాతంత్ర ఫలాలు అందిపుచ్చుకొని మనుగడ సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీలో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

**– జాతీయ జెండా ను ఎగురవేసిన ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**



అనంతపురం, మేజర్ న్యూస్ :75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మెడికల్ కళాశాల ఆవరణం లో ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా, రాజ్యాంగ విలువలను అనుసరిస్తూ గత 75 సంవత్సరాలుగా మన భారతదేశం సర్వ మానవ సౌభ్రాతృత్వదేశంగా, భిన్నత్వంలో ఏకత్వంతో అన్ని దేశాలకు ఆదర్శప్రాయంగా నిలవడం మన భారతదేశ ఘనమైన సాంస్కృతిక వారసత్వ సంపదకు నిదర్శనమని, అంబేద్కర్,గారి రాజ్యాంగ నిర్మాణం ప్రకారం, సమానత్వాన్ని అన్నిచోట్ల కలిగి ఉంటే భారతరత్న అంబేద్కర్ కల సత్కారం అవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సుమారు 110 మంది వైద్యులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్, ప్రిన్సిపల్ ఆఫీస్ స్టాఫ్, ఎన్ ఎస్ ఎస్,స్పోర్ట్స్ లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. మెడికల్ కళాశాల ఆంధ్ర ప్రదేశ్ లోనే అత్యుత్తమమైన కళాశాలగా ఎదగడానికి ఇక్కడి సిబ్బంది కృషి చేస్తున్న తీరు అద్భుతం అని అన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య శారోన్ సోనియా, నవీన్, ఆత్మారాం, సుబ్రమణ్యం, ప్రొఫెసర్లు డాక్టర్ రామస్వామి నాయక్, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ సంధ్య, డాక్టర్ సుచిత్ర సౌరి, డాక్టర్ భీమసేన ఆచార్, డాక్టర్ వేముల శ్రీనివాసులు, డాక్టర్ శివ శంకర్ నాయక్, డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ సరళ, డాక్టర్ రామస్వామి, డాక్టర్ నాగ శ్రీధర్ రావు, డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్ లు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ చంద్రశేఖర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ ఆదేశాల మేరకు నగరంలోని సప్తగిరి సర్కిల్, జనసేన పార్టీ కార్యాలయం వద్ద నగర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు, వీరమహిళలు, జనసైనికులు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు పొదిలి బాబురావు మాట్లాడుతూ స్వేచ్ఛాయుత భారతంలో అభివృద్ధి అన్ని వర్గాలకు చేరువ కావాలని, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేలా ప్రజలందరూ భాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నగర ఉపాధ్యక్షులు సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపా ధనుంజయ్, కిరణ్ కుమార్, జయమ్మ, అవుకు విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



రొళ్ల, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవం ప్రాధాన్యత గురించి వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నాయకుల చిత్ర పటాలకు నివాళులు అర్పించిన నంతరం పూజలు నిర్వహించారు. పుర విధులు గుండా జాతీయ జెండాలను పట్టుకుని దేశ భక్తి గీతలను పాడుతూ ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు.వివిధ అట పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : భారత 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ సమీపంలోని హిందూపురం రోడ్డులో ఉన్న వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయం వద్ద ఏడిఏ సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. సందర్భంగా అని గణతంత్ర దినోత్సవ ప్రాము ఖ్యతను కార్యాలయ సిబ్బంది అధికారులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోంది

**– సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, కార్యదర్శి హిదయతుల్లా**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రపంచానికే మన రాజ్యాంగం ఆదర్శంగా నిలుస్తోందని అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, పంచాయతీ కార్యదర్శి హిదయాతుల్లా పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పంచాయతీలోని గ్రామ సచివాలయంలో జాతి పిత మహాత్మాగాంధీ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు ముందుగా పూలమాలలు వేసి ఆ మహానేతలకు వారు ఘననివాలి అర్పించి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయులు ఎన్నో ఏళ్ళు బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్రాన్ని సాధించారన్నారు.మన భారత రాజ్యాంగ విలువ ఎంతో గొప్పదని ,భారతరత్న అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఇదే రోజున అమల్లోకి వచ్చిందన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు మనం అన్ని హక్కులూ అనుభవిస్తున్నామని,.రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములైన మహానీయులను స్మరించు కోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అభివృద్ధిలో కూడా పంచాయతీ ముందు ఉందన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో పంచాయతీలో వైసీపీ పాలనలో కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వార్డు సభ్యులు , అధికారులు, ప్రజల సహకారంతో పంచాయతీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారా దులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు, పంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**– పదవ తరగతి విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూదన్ రావు సూచన**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వసతి గృహాలలో గ్రామీణ పేద విద్యార్థులే అత్యధికంగా వసతి పొందుతూ చదువుతున్నారని, చదువుకు పేదరికం అడ్డు కాదని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈ ఓ ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఎస్సీ నెంబర్ 2, నెంబర్ 4 హాస్టల్లోని పదో తరగతి విద్యార్థులకు స్టడీ చేర్, ప్యాడ్, స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ వెల్ఫేర్ జేడీ ఎస్. మధుసూదన్ రావు, విద్యాశాఖ పరీక్షల విభాగం ఏసి గోవింద నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ.... జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే పదోతరగతి పరీక్షల్లో పాస్ కావడమే మొదటి మెట్టు అన్నారు. పదో తరగతి పరీక్షలకు ఇంకా 48 రోజులు సమయం ఉందని, సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ కావడానికి ప్రయత్నించాలన్నారు. కష్టపడితే గాన్ని ఏదీ రాదన్నారు. పదో తరగతి పరీక్షల్లో పాస్ కావాలని కోరిక మీలో రావాలని విద్యార్థులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ ,హెచ్ఎం, ఎంఈఓ సంఘం ఆధ్వర్యంలో స్టడీ చెర్, ప్యాడ్, స్టడీ మెటీరియల్ ఇవ్వడానికి ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. వీటిని సద్వినియం చేసుకొని బాగా చదువుకోవాలన్నారు. పరీక్షల్లో పాస్ కావడానికి సొంతంగా ప్రాక్టీస్ చేయాలన్నారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలని సూచించారు. ఏసీ గోవింద నాయక్ మాట్లాడుతూ.... చదువుకు పేదరికంతో సంబంధం లేదన్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు రావాలని ఆకాంక్షిస్తూ హాస్టల్ జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం జేడీకి ఉత్తమ అవార్డు రావడంతో సన్మానం చేయడం జరిగింది. అలాగే అతిధులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, శ్రీ సత్య జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వర్, కోషాధికారి రమేష్ కుమార్, రాష్ట్ర మహిళా ప్రతినిధి అరుణమ్మ , రాష్ట్ర ప్రతినిధులు హరికృష్ణ, సాయి ప్రసాద్, శ్రీనివాస ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి ఓబుళపతి, రామచంద్ర, వార్డెన్లు లక్ష్మీనారాయణ , నాగార్జున రెడ్డి, దేగావత్ రవీంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అనిలా జాతీయ జెండా ఎగరవేసి వందనం చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, స్వతంత్ర సమరయోధుల చరిత్రను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహానుభావుల త్యాగ ఫలితమే గణతంత్రం

**– ఎంపీటీసి బొంత మాధవీలత**

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మహానుభావులు ప్రాణ త్యాగ ఫలితమే నేడు మనం గణతంత్ర దినోత్సవం జరుపకుం టున్నామని పి. కొత్త పల్లి ఎంపీటీసీ బొంత మాధవీలత అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరిం చుకుని ప్రాథమిక పాఠ శాల యందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బొంత మాధ వీలత మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా దేశమంతటా ఒక పండుగ వాతావ రణంగా జరుపుకుం టూన్నామని. ఈ రోజు దేశ చరిత్రలోనే మరచి పోని ఘట్టం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయలు మహేంద్ర, గ్రామస్తులు, విద్యార్థులు. పాల్గొన్నారు.







# గణతంత్ర వేడుకల్లో ఉత్తమ అవార్డు గ్రహీతలు















# గణతంత్ర వేడుకల దృశ్య మాలిక







అనంతపురం జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో గణతంత్రవేడులు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.









# షర్మిలమ్మ పర్యటనను విజయవంతం చేయండి



అగళి మేజర్ న్యూస్: అనంతపురంలోని లలితా కళా పరిషత్ నందు రేపు అనగా ఈనెల 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ పర్యటనకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు రాజన్న మరియు కన్వీనర్ లోకేష్ లు కోరారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి 28వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు అగళి కి వచ్చి చేరుకోవాలని ఇక్కడి నుంచి అనంతపురానికి ప్రత్యేక బస్సులో వెళ్లడం జరుగుతుందని వారు తెలిపారు. లలిత కళాపరిషత్ లో సాయంత్రం 5 గంటలకు షర్మిలమ్మ సమావేశం లో ప్రసంగించనున్నట్లు వారు తెలిపారు. కావున షర్మిలమ్మ పర్యటనను విజయవంతం చేయడానికి అత్యధిక సంఖ్యలో యువకులు తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లోకేష్,మాజీ సర్పంచులు వన్నేశప్ప, నరసింహయ్య, యూత్ కన్వీనర్ శ్రీనివాస్, మారుతి, నరసప్ప,వెల్డింగ్ నరసింహప్ప,నరసే గౌడ భీమరాజు, సన్నప్ప తదితరులు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీలో చేరనున్న దగ్గుపాటి సౌభాగ్య



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కాకతీయ సేవా సంఘం ప్రతినిధిగా విశేష సేవలందిస్తున్న పట్టణానికి చెందిన దగ్గుపాటి సౌభాగ్య త్వరలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోనున్న ట్లు తెలుస్తోంది. పార్టీలోకి చేరే విషయంపై దగ్గుపాటి సౌభాగ్యను సంప్రదించగా ఆమె నిజమేనన్న సమాచారాన్ని స్పష్టం చేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి పిలుపుమేరకు పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీ లో చేరెందుకు సముకుత వ్యక్తం చేశారు. జనవరి నెల ఆఖరిలోపు పార్టీలో చేరేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దివంగత నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్టనున్ దిగ్విజయంగా జరిపి పురందరేశ్వరి దృష్టిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టకు విలువైన సొంత స్థలాన్ని ఇవ్వడమే కాకుండా, ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించడంలో విజయం సాధించి బిజెపి దృష్టిని ఆకర్షించారు. జనవరి ఆఖరు లోపు దగ్గుపాటి సౌభాగ్య మరి కొందరితో కలిసి భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు దాదాపుగా ఖరారైనట్లు కనిపిస్తోంది.



# ప్రశంసా పత్రం అందుకున్న హాస్టల్ వార్డెన్ మహబూబ్ బాషా

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా ఉత్తమ అధికారిగా మండలం లోని గౌనిపల్లి బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ మహబూబ్ బాషా ఎంపిక య్యారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే 108 లో పనిచేస్తున్న హేమలత ఉత్తమ సేవలు అందించడంతో ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకొ న్నారు. ప్రశంసా పత్రాల అందుకున్న ఇరువురి అధికారులకు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు



అనంతపురం, మేజర్ న్యూస్ : కుటుంబాలను పక్కనపెట్టి ప్రజాసేవ చేస్తున్నటువంటి పోలీస్ సిబ్బంది వారు సేవలను గుర్తించి గణతంత్ర వేడుకల్లో సందర్భంగా కలెక్టర్ గౌతమి ఎస్పి పంపు రాజన్ చేతుల మీదుగా సింగనమల గుత్తి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటువంటి సుంకన్న కుమార్ మరి కొంతమందికి ప్రశంస పత్రాలు అందించారు. ఎందుకంటే ఎన్నో ఆటంకాలు ఎదురైనా పోలీస్ సేవలు ఎప్పటికీ మరువలేనివని కొన్ని జ్ఞాపకాల ద్వారా వారి సేవలు గుర్తించి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అనంతరం సుంకన్న, బేగారి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రశంస ద్వారా మాకింగా బాధ్యత పెరిగినది సేవలు మరిన్ని చేస్తామని తెలియజేశారు.

# జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారిగా జి.రామసుబ్బారెడ్డి బాధ్యతలు స్వీకరణ..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా మైనారిటీ వెల్ఫేర్ కార్యాలయంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ గా జి. రామసు బ్బారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భం గా రామసుబ్బారెడ్డి ని కార్యాలయ సిబ్బంది, మిత్ర బృందం పుష్పగు చ్ఛాలు అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలియజేశారు.

## ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

### – పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి నగరంలో ఈ మధ్యకాలంలో చాలామంది ఏమాత్రం పర్మిషన్ తీసుకోకుండా ఇస్తానుసారంగా గృహాలు కడుతున్నారని తెలిసినది. అందులో భాగంగానే పామిడి పట్టణంలో స్టేట్ బ్యాంక్ సమీపంలో ఒక వ్యక్తి పర్మిషన్ లేకుండా ఇల్లు కడుతుంటే డైరెక్ట్ గా పంచాయతీ సిబ్బందితో కలిసి కార్యదర్శి చంద్రశేఖర్ వచ్చి నీకు ఏమాత్రం పర్మిషన్ లేదు మీరు కట్టకూడదని ఆదేశాలు జారీ చేస్తే ఆ వ్యక్తి నేను ఒక్కడే కాదు గ్రామంలో చాలా మంది పర్మిషన్ లేకుండా కడుతున్నారు వారిపై చర్యలు తీసుకోకుండా నాపై ఇంతకు చర్యలు తీసుకుంటున్నామని అడిగారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తన సిబ్బందికి పామిడి పట్టణంలో ఎవరైనా ఎంతటి వారైనా పర్మిషన్ లేకుండా ఏ పని చేసినా వెంటనే ఆ పనులు ఆపేసి పంచాయతీ కార్యాలయం దగ్గరకు వచ్చి పర్మిషన్ తీసుకోవాలని ఆదేశించారు ఇప్పటికైనా పామిడి పట్టణంలో ఉన్నటువంటి ప్రజలు పర్మిషన్ తీసుకోకపోతే ఎంతటి వారు ఉపేక్షించేది లేదని కార్యదర్శి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.